ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -53 పేజీలు - 08 వెల - 06/- బుధవారం 4 జూన్ 2025



# కల నెరవేరింది

## 18 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత

## ఆర్సీబీ తొలి ఐపీఎల్ టైటిల్ కైవసం



**అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్‌లో పంజాబ్ సూపర్ కింగ్స్‌పై ఉత్కంఠ విజయం**

**బెంగళూరు నగరం మొత్తం హోరెత్తిన విజయోత్సవాలు, రోడ్లపైకి అభిమానులు**

**కోహ్లీ 18 ఏళ్ల అంకితభావమే ఈ విజయానికి కారణమన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య**

**సంబరాల నేపథ్యంలో బెంగళూరులో కట్టుదిట్టమైన పోలీసు భద్రత**

ఈ సాల కప్ నమదే (ఈ ఏడాది కప్ మనదే) అంటూ... 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు తొలిసారి ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ట్రోఫీని కైవసం చేసుకుంది. అహ్మదాబాద్‌లో ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పంజాబ్ సూపర్ కింగ్స్‌పై అద్భుత విజయం సాధించి, బెంగళూరు నగరానికి చిరస్మరణీయమైన రాత్రిని అందించింది. ఈ చారిత్రక విజయంతో నగరం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది.మ్యాచ్ ముగిసిన వెంటనే బెంగళూరు వీధులు జనసంద్రంగా మారాయి. అభిమానులు జెండాలు ఊపుతూ, బాణాసంచా కాలుస్తూ, నినాదాలతో హోరెత్తించారు. ఇందిరానగర్ నుండి కోరమంగళ వరకు, ఎంజీ రోడ్ నుండి బ్రిగేడ్ రోడ్ వరకు నగరం మొత్తం ఎరుపు, బంగారు వర్ణాలతో నిండిపోయింది. అభిమానుల పాటలు, నృత్యాలు, కేరింతలతో రాత్రంతా సందడి వాతావరణం నెలకొంది. చర్చ్ స్ట్రీట్‌లోని పబ్‌లు, కేఫ్‌ల వద్ద వందలాది మంది అభిమానులు గుమిగూడి మ్యాచ్ చివరి క్షణాలను వీక్షించారు. ఆర్సీబీ గెలుపు ఖరారైన వెంటనే, అపరిచితులు సైతం ఆనందంతో ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. యువకులు బాణాసంచా కాల్చగా, "ఈ సాలా కప్ నమదే!" నినాదాలు మిన్నంటాయి.



# నేరగాళ్లకు మాజీ సీఎం పరామర్శలా..?

**దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ఠ**

**ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు**

**అమరావతి జూన్ 03( రిపబ్లిక్ న్యూస్)** నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శ.. దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ఠ అని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. గంజాయి బ్యాచ్ సానుభూతి పలకడం బాధాకరమని రఘురామకృష్ణంరాజు అన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలుండవు అనే సామెత జగన్‌లాంటి వారిని చూసే వచ్చింది. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి రాజకీయంగా ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులపై హత్యాయత్నం చేసిన నిందితులకు జగన్ అండదండలా? నాడు ఎంపీగా ఉన్నప్పుడు అప్పటి అధికారి సునీల్‌కుమార్‌తో నన్ను కస్టడీలో కొట్టించింది జగనే. ఆయన్ను చూసి జాలిపడటం తప్ప ఇంకేమీ

# త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్

## ☛పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్ష

**అమరావతి, జూన్ 03( రిపబ్లిక్ న్యూస్):** త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయను న్నట్టు సిఎం చంద్రబాబునాయుడు చెప్పారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. తొలిదశలో అమరా వతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టనున్నట్టు- వివరించారు. హైవేల తో అన్ని రాష్ట్ర రహదారులను అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు. మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తికాగా.. వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికాను న్నాయని అధికారులు సీఎంకు వివరించారు. రామాయపట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89 శాతం, మూలపేట పోర్టు మొదటిదశ పనులు 46.59 శాతం, కాకినాడ గేట్‌వే పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మొదటి దశ నిర్మాణం పనులు 97.72 శాతం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ



పనులు 81.17 శాతం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 69.20 శాతం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 78.94 శాతం పూర్తయ్యాయని అధికారులకు సీఎంకు తెలిపారు.

# ఎపిలో యోగాంధ్ర కార్యక్రమాలు భేష్



**న్యూఢిల్లీ, జూన్ 03( రిపబ్లిక్ న్యూస్)** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్నిపురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో యోగా కార్యక్రమాలు జరుగుతున్న తీరుపట్ల ప్రధాని మోడీ ఆనందం వ్యక్తం చేశారు. నెలరోజులపాటు చేపడతున్న కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నా యని అన్నారు. యోగాంధ్ర దినోత్సవం పట్ల ప్రజల్లో ఉత్సాహాన్ని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీఅన్నారు. యోగాంధ్ర 2025 పేరిట యోగాకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు ఆంధప్రదేశ్ ప్రజలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. జూన్ 21న ఏపీలో యోగా దినోత్సవం జరుపుకొనేందుకు ఎంతో ఆసక్తితో ఎదురుచూ స్తున్నట్లు-పేర్కొన్నారు.మిగతాది 2లో...

# ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

**ఆపరేషన్ సిందూర్‌కు అందుకే బ్రేక్**

**రాహుల్ గాంధీ విమర్శలు**



**భోపాల్, జూన్ 03( రిపబ్లిక్ న్యూస్)** ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్‌కాల్ రాగానే ప్రధాని నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని ఆరోపించారు. భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో మంగళవారం నాడు జరిగిన పార్టీ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ నేతలపై చిన్న ఒత్తిడి వచ్చినా సరే భయపడి పారిపోతారని మిగతాది 2లో...



# వ్యవస్థలన్నీ నిర్వీర్యం

**కూటమి ప్రభుత్వాన్ని త్వరగా సాగనంపాలి**

**నడిరోడ్డులో యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం**

**చంద్రబాబు రాకతో సంక్షేమం ఆగిపోయింది**

**రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పింది**

**వెన్నుపోటు దినోత్సవంలో నిరసించండి**

**తెనాలి పర్యటనలో వైసిపి అధినేత జగన్ విమర్శలు**

**గుంటూరు, జూన్ 03( రిపబ్లిక్ న్యూస్):** కూటమి పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని.. లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందని.. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఎంతమాత్రం మంచిది కాదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెనాలిలో పర్యటించిన ఆయన.. నడిరోడ్డులో యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ దాష్టికాన్ని ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు.

మిగతాది 2లో...

# బనకచర్లను ఒప్పుకోం

**అడ్డుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం**

**మా అభ్యంతరాలను కేంద్రానికి తెలియజేశాం**

**కేంద్ర మంత్రిసి.ఆర్ పాటిల్‌కు ఫిర్యాదు చేశాం**

**బనకచర్లనుఅడ్డుకోవాలని కోరాం**

**గోదావరి రివర్ మేనేజ్‌మెంట్‌బోర్డుకు,**

**కేంద్ర మంత్రికి లేఖలు రాశాం**

**మీడియాతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**న్యూఢిల్లీ, జూన్ 03( రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సముద్రంలో కలిసే నీళ్లే వాడుకుంటామని ఏపీ నేతలు ఎలా చెబుతారని ప్రశ్నించారు. మంగళవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ బనకచర్లను అడ్డుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. సముద్రంలోకి వృథాగా పోయే జలాలనే వినియోగిస్తామని ఆంధ్రప్రదేశ్ నేతలు పేర్కొనడం విస్మయం కలిగిస్తోందన్నారు. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర మంత్రి సి.ఆర్. పాటిల్‌కు లేఖలు రాశామని, ఈ అంశంపై కేంద్ర మంత్రితో నేరుగా మాట్లాడి ప్రాజెక్టును అడ్డుకోవాలని కోరినట్లు వివరించారు. తమ అభ్యంతరాలను కేంద్రానికి తెలియచేశామని, ఈ అంశంపై సరైన సమయంలో స్పందిస్తామని ఉత్తమ్ తెలిపారు.మిగతాది 2లో...

# బనకచర్లను ఒప్పుకోం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే ఇటువంటి ప్రాజెక్టుల విషయంలో ఏ మాత్రం రాజీపడేది లేదని ఆయన స్పష్టం చేశారు.బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్ర ఆర్థిక శాఖ ప్రత్యేక సమావేశం : కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ పోలవరం-బనకచర్ల రివర్ లింక్ ప్రాజెక్ట్ డీపీఆర్ పై చర్చించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. రూ.81,000 కోట్లతో నిర్మించాలని ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తోంది. ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల రివర్ లింక్ ప్రాజెక్ట్ డీపీఆర్( డిటేయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్)పై చర్చించినట్లు సమాచారం. రూ.81 వేల కోట్లతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడానికి ఏపీ ప్రయత్నం ప్రయత్నాలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రాజెక్ట్‌తో కలిగి ప్రయోజనాలు వివరిస్తూ డీపీఆర్ రూపొందించారు. ఈ నేపథ్యంలో జూన్ 2న న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు.

ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు ఏపీ అధికారులను ప్రశ్నించగా వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు తెలుస్తుంది. అయితే బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ వ్యతిరేకిస్తోంది. ఈ అంశాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరోవైపు సముద్రంలోకి వెళ్లే జలాలు మాత్రమే వినియోగించుకుని జనకచర్ల రూపొందించామని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ఇందులో తెలంగాణకు అభ్యంతరమేంటని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సైతం ప్రశ్నించారు. గతంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భేటీలో సీఎం చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ఇప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ కోరిన పూర్తి వివరాలను ఏపీ నీటి పారుదల, ఆర్థిక శాఖల అధికారులు సమర్పించినట్లు తెలిసింది.

## ఎపిలో యోగాంధ్ర కార్యక్రమాలు భేష్

(మొదటి పేజీ తరువాయి)

జూన్ 21న విశాఖలో 5 లక్షల మందితో ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. విశాఖలో జరిగే యోగా ఈవెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనను న్నారు. అందరూ యోగా దినోత్సవంలో పాల్గొనాలని, యోగాను నిత్య జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగాంధ్ర లో భాగంగా చిత్తూరు సమీపంలోని పులిగుండుట్విన్‌హిల్స్‌లో దాదాపు 2వేల మందికి పైగా ఔత్సాహికులు యోగాసనాలు వేస్తున్న ఫొటోలను కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ 'ఎక్స్'లో షేర్ చేయగా.. ఆ ట్వీట్‌ను ప్రధాని రీట్వీట్ చేశారు. జీవన శైలిలో భాగమయ్యేలా యోగాను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన విషయం తెలిసిందే. మే 21 నుంచి జూన్ 21 వరకు కూటమి ప్రభుత్వం గ్రామ, మండల, నియోజ కవర్గ స్థాయిలో యోగాపై అవగాహన కల్పిస్తోంది. కనీసం 2 కోట్ల మందికి తక్కువ కాకుండా పాల్గొనా లన్నది సంకల్పంగా పెట్టుకోగా.. 10 లక్షల మందికి పైగా యోగా సర్టిఫికెట్లు- ఇవ్వాలనేది లక్ష్యంగా పెట్టుకుంది.

## టంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి చెప్పగానే మోడీ సరెండర్ అయ్యారని విమర్శించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంక్షోభంలో నిర్ణయాత్మక వైఖరి ప్రదర్శించారని రాహుల్ గుర్తుచేశారు. 1971లో అమెరికా సెవెన్త్ ఫ్లీట్ వచ్చినప్పుడు, నేను ఏమి చేయాలో అదే చేస్తానంటూ ఇందిరాగాంధీ చెప్పారని అన్నారు. కానీ ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకు మాత్రం ఇండిపెండెన్స్ సమయం నుంచీ లొంగుబాటు- లేఖలు రాయడం అలవాటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ లొంగిపోదని చెప్పారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారని, సూపర్ పవర్‌లను ఎదిరించి పోరాటం చేశారని చెప్పుకొచ్చారు. కాగా, ఇండియా-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఎవరూ మధ్యవర్తిత్వం చేయలేదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీ-వల వివరణ ఇచ్చింది. ఇరుదేశాల డీజీఎంఏలు నేరుగా చర్చించి కాల్పుల విరమణకు నిర్ణయించినట్టు- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన మే 7 నుంచి.. కాల్పుల విరమణ జరిగిన మే 10 వరకూ కేవలం మిలటరీ పరిస్థితిపైనే భారత్, అమెరికా మధ్య సంభాషణలు జరిగాయే కానీ, సుంకాల అశం ఎక్కడా ప్రస్తావనకు రాలేదన్నారు.

## నేడు ఎపి కేబినేట్ భేటీ

**అమరావతి, జూన్ 03( రిపబ్లిక్ న్యూస్) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ కానుంది. బుధవారం ఉదయం 11. 00 గంటలకు వెలగపూడిలోని సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ భేటీలో రాజధాని అమరావతి నిర్మాణంపై చర్చించనున్నారు. అలాగే అమరావతిలో నిర్మించే జీఏడీ టవర్ టెండర్లకు కేబినెట్ అమోదం తెలపనుంది. ఇక హెచ్‌వోడీ నాలుగు టవర్ల టెండర్లకు సైతం కేబినెట్ అమోదించనుందనితెలుస్తుంది. మరోవైపు రాజధాని అమరావతి ప్రాంతంలో రెండో దశలో 44 వేల ఎకరాల భూమి సేకరించే అంశాన్ని సైతం చర్చించి.. ఆమోదించే అవకాశమున్నట్లు సమాచారం. అలాగే అమరావతిలో 5 వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి కేబినెట్ అమోదం తెలపనుంది. 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ కాంపెక్స్, మరో 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీ హబ్ నిర్మాణం చేపట్టనున్నట్లు- తెలుస్తోంది. వివిధ సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి అమోదం తెలపనుంది. ఇక తల్లికి వందనంపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది. అదే విధంగా కూటమి సర్కార్ ఏడాది పాలనపై ప్రత్యేక చర్చ జరగనుంది. జూన్ 21వ తేదీన వైజాగ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా డేపై చర్చించనున్నారు. జూన్ 5వ తేదీన జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంపై చర్చించనున్నారు. ఇంకోవైపు 48వ సీఆర్డీఏ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని అమరావతికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. అదీకాక రాజధాని అమరావతికి మరికొన్ని వేల ఎకరాల భూమి అవసరమవుతుందని ప్రభుత్వం భావిస్తుంది. ఆ క్రమంలో ఆ సేకరణకు సంబంధించిన అంశాలు ఈ కేబినెట్ భేటీ-లో ఒక కొలిక్కి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

## జగన్ రాక్షస పాలనకు తెరదించి ఏడాది

- మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి,జూన్ 03( రిపబ్లిక్ న్యూస్) :** వెన్నుపోటు దినమంటూ జగన్ కొత్త నాటకానికి తెరలేపారని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. ఐదేళ్లు ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. జూన్ 4న వైకాపా నేతలు పశ్చాత్తాప దినంగా నిర్వహించుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వ పాలన చూసి ఆ పార్టీ నేతలు ఓర్వలేకపోతున్నారు. అలవాటు ప్రకారం అసత్యాల ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. తల్లి, చెల్లిని వెన్నుపోటు పొడిచిన జగన్‌ను ప్రజలు నమ్మట్లేదు. ఇదే వైఖరి కొనసాగితే వైకాపా పరిస్థితి గుండుసున్నానేనని అనగాని విమర్శించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనకు సరిగ్గా ఏడాది క్రితం ప్రజలు ముగింపు పలికారని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రజలను వేధించిన సైకో నేతకు చాచి కొట్టినట్లు బుద్ధి చెప్పారని అన్నారు. ఐదేళ్ల పాటు- ప్రజలకు చేసిన మోసానికి జగన్మోహన్‌రెడ్డి నిజానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని.. కానీ వెన్నుపోటు- దినమంటూ డ్రామాలు ఆడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. మంగళవారం అమరావతిలో మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా జగన్, వైసీపీ నేతలపై షాకింగ్ కామెంట్స్ చేశారు.

# రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిరసనల్లో పాల్గొనాలి అని జగన్ పిలుపు ఇచ్చారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పిందని.. పోలీస్ వ్యవస్థ దిగజారిపోయిందని జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. పోలీసుల చేతిలో హింసకు గురైన యువకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో చంద్రబాబు పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. ప్రశ్నించే గొంతులను అణగ దొక్కుతున్నారు. మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు. రెడ్‌బుక్‌తో వేధించి హింసిస్తున్నారు. పోలీస్ వ్యవస్థ వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యం అన్నారు. తెనాలి పోలీసుల చేతిలో దళితులు, మైనారిటీల ముగ్గురు పిల్లలు దెబ్బలు తిన్నారు. రాకేష్ హైదరాబాద్‌లో జొమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆ యువకుడు తెనాలిలోనే ఉండడం లేదు. పాత కేసులో వాయిదా కోసం తెనాలికి వచ్చాడు. రాకేష్‌ను చూడడానికి అతని స్నేహితులు వచ్చారు. వాళ్లు కూడా మంగళగిరి నుంచి వచ్చారు. జాన్ విక్టర్ జూనియర్ అడ్వకేట్. బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం కూడా ఉంది. ఐతా నగర్‌లో సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్ ఎవరితో గోవడ పడుతుంటే ఈ యువకులు అడ్డుకున్నారు. గొడవ పడుతున్న కానిస్టేబుల్‌ను వీళ్లు ప్రశ్నించారు. కేవలం కానిస్టేబుల్‌ను ప్రశ్నించడం వీళు చేసిన తప్పా?. ఏప్రిల్ 24న కానిస్టేబుల్‌ను యువకులు ప్రశ్నించారు. 25న పోలీసులు మంగళగిరి వెళ్లి జాన్ విక్టర్, కరీముల్లాను కొట్టుకుంటూ తీసుకొచ్చారు. తెనాలి పీఎస్‌లో కూడా పడేసి కొట్టారు.



ఏప్రిల్ 26న ఐతానగర్‌లో నడిరోడ్డు మీద పడేసి ముగ్గురిని చితకబాదారు. కొట్టొద్దని వేడుకున్నా పోలీసులు వదల్లేదు. యువకుల పరువు ప్రతిష్టలతో ఆడుకుంటూ పడేసికొట్టారు. విక్టర్ జేబులో కత్తి పోలీసులే పెట్టారు. ఈ వ్యవహారంలో తెనాలి టూటౌన్ సీఐ, మరో పీఎస్ సీఐ కూడా ఉన్నారు. ఇద్దరూ వీఆర్వో సమక్షంలో పంచనామా రాసుకున్నారు. అరెస్ట్ చేసిన వాళ్లను సకాలంలో కోర్టు ముందు ప్రవేశపెట్టలేదు. ఇది చట్టాన్ని ఉల్లంఘించడం కాదా అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఈ ఘటన జరిగిన తర్వాతే ముగ్గురి మీద రౌడీషీట్ తెరిచారు. పోలీసులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారనేది అర్థమవుతోంది. పోలీసులే తీర్పులు ఇస్తున్నారు. జరుగుతున్నది అన్యాయం అని తెలిసి కూడా.. ఎల్లో మీడియా బ్యాచ్ దారుణంగా కథనాలు ఇచ్చింది. గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లంటూ పరువు తీస్తూ కథనాలు ఇచ్చా యి. కేసులు ఎవరి మీదా అయినా ఉండొచ్చు. ఆ వ్యహారాన్ని కోర్టులు చూసుకుంటాయి. చంద్రబాబుపై 24 కేసులున్నాయని నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి తన్నడం ధర్మమేనా?. పోలీసులే చట్టాన్ని ఉల్లంఘిస్తారా?. ఇలా చేసే నైతికత పోలీసులకు ఉందా? ఇది ధర్మమేనా?. పరువు, ప్రతిష్టలు తీసే హక్కు పోసులకు ఉందా?. నడిరోడ్డుపై కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారు? పోయిన ఆ కుటుంబాల పరువును ఎవరు తీసుకొస్తారని జగన్ ప్ర శ్నించారు. జగన్ వెంట అంబటి రాంబాబు తదితరులు ఉన్నారు.

# మైనారిటీల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

### కేంద్ర పథకాల సమర్థ వినియోగానికి కార్యాచరణ- మంత్రి ఫరూక్

### పీఎం వికాస్, పీఎంజేవీకే, ఎన్‌ఎండిఎఫ్ సి పథకాలపై మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్ష

**అమరావతి జూన్ 3( రిపబ్లిక్ న్యూస్) :**రాష్ట్రంలోని మైనారిటీల ఆర్థిక స్వావలంబన, సామాజిక స్థితిగతులను మెరుగుపరచడమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మైనారిటీ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి కార్యాచరణ బద్ధంగా ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.మంగళవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ లో మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీ కార్యాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కేంద్ర పథకాలపై మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు. ప్రధానమంత్రి విరాసత్ క సంవర్ధన్ ( పీఎం వికాస్ ), ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం ( పీఎంజేవీకే ), జాతీయ మైనారిటీల అభివృద్ధి ఆర్థిక సంస్థ ( ఎన్ ఎం డి ఎఫ్ సి ) పథకాల ద్వారా రాష్ట్రానికి వచ్చే నిధుల వినియోగం, అందుకు తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై మంత్రి ఫరూక్ సుదీర్ఘంగా సమీక్ష చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, వక్ఫ్ సర్వే కమిషనర్ షిరీన్ బేగం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ భాష, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎం.డి ఏ. శేఖర్, వక్ఫ్ బోర్డు సీఈవో మహమ్మద్ అలీ, మైనారిటీ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ సుధాకర్ రావు తదితరులతో కేంద్ర మైనారిటీ మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న పథకాలపై, పురోగతికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి ఫరూక్ సమీక్షించారు. ఈ సందర్భంగా



మంత్రి ఫరూక్ మాట్లాడుతూ స్కాలర్‌షిప్ లు, పీఎం వికాస్, పీఎంజేవీకే, ఎన్ ఎం డి ఎఫ్ సి పథకాల ద్వారా మైనారిటీలలో ఆర్థిక స్వావల%శీ%బన సాధించడానికి, వృత్తి నైపుణ్య అభివృద్ధితో ఉపాధి అవకాశాలను పెంపొందించడం కోసం, విద్యను మరింత అందుబాటులోకి మైనారిటీల చెంతకు చేర్చడం ద్వారా సామాజిక స్థితిగతులలో ఉన్నత స్థాయిలో మెరుగుపరిచేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, కేంద్ర మైనారిటీ పథకాలను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా మైనారిటీ వర్గాల సంక్షేమానికి కార్యాచరణ బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. మైనారిటీ మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న విభాగాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మైనారిటీ సంక్షేమ పథకాల అమలు కోసం, కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సమన్వయంతో ఆయా విభాగాలు కలిసి పనిచేయాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు. మైనార్టీల ఆర్థిక ఉన్నతి కోసం, స్వయం ఉపాధి కల్పన కోసం నైపుణ్య అభివృద్ధి శిక్షణతో పాటు, సరళీకృతమైన విధానాలతో రుణాలను బ్యాంకుల ద్వారా అందించడం, రాయితీకి సంబంధించిన అంశాలపై అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు.

## నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శలా..?

(మొదటి పేజీ తరువాయి)

చేయలేం అని రఘురామ ఎద్దేవా చేశారు. అరాచకాలు చేసినవారికి జగన్ మద్దతివ్వడం దారుణమని చెప్పారు. డాక్టర్ సుధాకర్‌ను జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. తనకు ఓటేయని ప్రజలపై వైసీపీ వెన్నుపోటు- దినోత్సవం చేస్తోందని ధ్వజమెత్తారు. హెల్త్ కార్డ్ కోసం కొంతమంది నకిలీ ధ్రువపత్రాలు ఇచ్చి మరి తెల్లరేషన్ కార్డు తీసుకుంటున్నారని.. అలా చేయొద్దని రఘురామకృష్ణంరాజు కోరారు. హెల్త్ కార్డ్ ఉన్న ప్రతి పౌరుడికి రూ. 25 లక్షలు కవరయ్యేలా చూడాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోందని రఘురామకృష్ణంరాజు చెప్పారు. ముందు తమ కమిటీ రిపోర్ట్‌ని అసెంబ్లీ స్పీకర్‌కు ఇస్తామని వెల్లడించారు. అవసరం లేకుండా కొంతమంది రేషన్ తీసుకోవడం వల్లే బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని అన్నారు. ఇప్పుడు కోటి 40 లక్షలు మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని వివరించారు. ఏపీలో మొత్తం కోటి 70 లక్షల కుటుంబాల్లో.. కోటి 40 లక్షలు బీపీఎల్ కిందే ఉన్నారనే విషయాన్ని నమ్మడం కష్టమని అన్నారు. రేషన్ అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వస్తే వారికి హెల్త్‌కార్డ్‌లో భాగంగా రూ. 25 లక్షలు కవరయ్యేలా చేస్తామని వివరించారు రఘురామకృష్ణంరాజు.ఏపీ ప్రభుత్వం రేషన్‌కు రూ.5, 100 కోట్లు- ఇస్తోందని.. ఇందులో రూ. 2000 కోట్లు- రేషన్‌లో మిగిలితే ఆ మొత్తం విద్యాశాఖకు ఖర్చు పెడితే నాణ్యమైన విద్యా లభిస్తుందని రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యానించారు. హెల్త్ కార్డ్, రేషన్ కార్డు, పెన్షన్ కార్డులను వేర్వేరుగా ఇస్తే ఎలా ఉంటుందనే విషయాన్ని తమ కమిటీ- ఆలోచించిందని చెప్పారు. ఈ విషయాన్ని అసెంబ్లీ స్పీకర్ ద్వారా ఏపీ ప్రభుత్వానికి అందించాలని నిర్ణయించామని తెలిపారు. 15 రోజులకు ఒకసారి తమ కమిటీ సమావేశం అవ్వాలని నిర్ణయించామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో పిటీ-షన్ కమిటీ- ఒక్కసారి కూడా సమావేశం కాలేదని అన్నారు. రేషన్ అవసరం లేకపోతే ఆ మేరకు నగదు బదిలీపై చర్చిస్తున్నామని తెలిపారు. కోటి 46 లక్షల రేషన్ కార్డులకు నగదు ఇస్తే ధాన్యం ఎవరు కొంటారని ప్రశ్నించారు. బియ్యం ఇవ్వకుండా డబ్బులు ఇస్తే ధాన్యం కొనరా అని అడిగారు. రేషన్ షాప్‌లో రేషన్ మాత్రమే కాకుండా అన్ని ప్రొవిజన్‌లు ఉండేలా చూసే ఆలోచన కూడా ఉందని అన్నారు. ఇప్పుడు అవసరం ఉన్న వారికి రేషన్ ఇంటి డెలివరీ అవుతుందని రఘురామకృష్ణంరాజు పేర్కొన్నారు.

## మెట్ల మార్గంలో టోకెన్ సెంటర్ మార్పు

### - అలిపిరి భూదేవి సెంటర్‌కు మార్చిన టిటిడి

**తిరుమల, జూన్ 03( రిపబ్లిక్ న్యూస్)** కలియుగ ప్రత్యక్షదైవమైన తిరుమల శ్రీవారిని దర్శించు కోవడానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. కొంతమంది భక్తులు నడకమార్గం ద్వారా తిరుమలకు చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకుంటూ ఉంటారు. అలిపిరి నడక మార్గం నుంచే కాకుండా శ్రీవారి మెట్టు నుంచి కూడా తిరుమలకు చేరుకునే అవకాశం ఉంది. అలిపిరి నడకమార్గంతో పోలిస్తే శ్రీవారి మెట్టు- మార్గం మెట్లు- తక్కువగా ఉండటంతో కొంతమంది భక్తులు అక్కడి నుంచి తిరుమలకు వెళ్లడానికి ప్రాధాన్యం ఇస్తుంటారు.ఇక తిరుమలకు కాలినడకన వెళ్లేవారికి టీటీడీ దివ్య దర్శనం టోకెన్లు జారీ చేస్తుంది. అలిపిరి, శ్రీవారి మెట్టు- మార్గాల వద్ద శ్రీవారి దివ్య దర్శనం టైమ్ స్లాట్ టోకెన్లు జారీ చేస్తోంది. అయితే.. శ్రీవారి మెట్ల వద్ద నడక మార్గంలో జారి చేసే టోకెన్ల కౌంటర్ ని తాత్కాలికంగా మార్పు చేసినట్లు టీటీడీ పేర్కొంది. శు క్రవారం నుంచి అలిపిరి వద్ద ఉన్న భూ దేవి కాంప్లెక్స్ వద్ద దర్శన టోకెన్లు జారీ చేయాలని నిర్ణయిం చింది.

# సూపర్ సిక్స్ హామీలకు బాబు పంగ నామాలు

### 3 లక్షల మంది ఉద్యోగాలు తొలగించిన వైనం

### ప్రశ్నించిన వారి పై పోలీసులతో అక్రమ కేసులు నగర మేయర్ మహమ్మద్ వసీం




**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం కార్పొరేషన్ జూన్ 3 :** రాష్ట్రంలో వెన్నుపోటుకు ఆద్యుడు చంద్రబాబు నాయుడు అని అన్ని వర్గాలను మోసం చేయడం ఆయన నైజమని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలకు బాబు పంగనామాలు పెట్టారు. 3 లక్షల మంది ఉద్యోగాలు తొలగించిన ఘనత చంద్రబాబుదే నన్నారు. ప్రశ్నించిన వారిపై పోలీసులతో అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో వెన్నుపోటు దిన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ నుండి నేడు నమ్మి ఓట్లు వేసిన ప్రజలు,అందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి వెన్నుపోటు బాధితులే అన్నారు. గత ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి ,అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ప్రజలతో ఓట్లు వేయించుకుని యేడాది గడుస్తున్నా వాటి గురించి పట్టించుకోకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు అంటున్న చంద్రబాబు హామీలు ఇచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితి గురించి తెలియదా అని ప్రశ్నించారు. సంపద సృష్టించి సంక్షేమ పథకాలను అందిస్తామని ఎన్నికల సమయంలో చెప్పారని యేడాది గడుస్తున్నా ఎందుకు సంపద సృష్టించ లేకపోతు న్నార న్నారు. అనంతరం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని,వాలేంటిర్ లకు రూ. 10 వేలు ఇస్తామని హామీలు ఇచ్చి, అధికారంలోకి రాగానే రేషన్ వాహన డ్రైవర్లు,మద్యం షాప్ లలో పనిచేసే వారిని ,వాలేంటిర్ లను తొలగించి 3 లక్షల మంది ఉద్యోగాలు తీసేసి వారి పొట్టకొట్టారన్నారు. వైసీపీ పాలనలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరుగా ప్రజల ఖాతాలలో సంక్షేమ పథకాల నిధులు జమచేసి ఆర్థిక భరోసా ఇచ్చారన్నారు .నేడు చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినా,ఎన్నికల హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన వారి పై పోలీసులను అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకు వైకుంఠ పాళీ అంటున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలు అమలు కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు నగరంలోని పాతురు చెన్నకేశవ దేవాలయం నుండి కలెక్టరేట్ వరకు వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నేడు నిర్వహించే వెన్నుపోటు కార్యక్రమంను విజయవంతం చేసి ప్రభిత్వానికి బుద్ధి చెపుదామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సాకే చంద్రలేఖ,కమల్ భూషణ్,వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు ,నాయకులు కుళ్లాయిస్వామి, దాదు,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థం వినియోగం - దుష్ప్రభావాలకు నిలయం

### -మానసిక వైద్య నిపుణులు విశ్వనాథరెడ్డి

**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం. క్రీడలు. జూన్ 3 :** నగరంలోని అశోక్ నగర్ లో ఉన్న జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలో జిల్లా కలెక్టర్ సహకారంతో నషా ముక్త్ భారత్ అభయాన్ లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తు,,మత్తు పదార్థం వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు సున్నితమైన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. మానసిక వైద్య నిపుణులు విశ్వనాథరెడ్డి పాల్గొనిమత్తు పదార్థాలు వినియోగం దుష్ప్రభావాలు, కౌన్సిలింగ్ లపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఈగల్ కమిటీ మెంబర్ మాట్లాడుతూ మత్తు పదార్థం వాడినట్లయితే తీసుకునే చర్యలు విధించే శిక్షణ గురించి వివరించారు. కార్యక్రమంలో భాగంగా కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువతీ యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగులు,వృద్ధుల చెంతకే బియ్యం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





**రిపబ్లిక్ న్యూస్,అనంతపురం కలెక్టరేట్ జూన్ 03 :** 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం నగరంలోని కొవ్వూరు నగర్ లో ఉన్న 6వ వార్డు ప్రభుత్వ చౌక దుకాణం పరిధిలో 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎస్.తాజున్ బి అనే కార్డుదారురాలు ఇంటి వద్దకు వెళ్లి సరుకులను జిల్లా కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కార్డుదారురాలితో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీరు ప్రభుత్వ చౌక దుకాణం దగ్గరకు వెళ్లారా, వీఆర్వో వచ్చి మీకు సరుకులు అందిస్తామని చెప్పారా, ఏ సమయానికి ఇంటి వద్దకు వచ్చి చెప్పారు, చౌక దుకాణం నుంచి సరుకులు తెచ్చుకోవడంలో ఇబ్బందులు ఉన్నాయా, రేషన్ బియ్యం నాణ్యత బాగుంటుందా, అన్నం వండారా, అని తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ సరుకుల కోసం 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదని, వారికి ఇంటి వద్దనే ఎఫ్.పి షాపు డీలర్లు వెళ్లి సరుకులు అందజేయాలని ఆదేశించారు. చౌక దుకాణాలలో సరిపడా సరుకులు అందుబాటులో ఉన్నాయని, కార్డుదారులు ఎవరు భయాందోళన చెందరాదని, ఈ విషయం కార్డుదారులకు తెలియజేయాలన్నారు. ప్రతినెల 1వ తేదీ నుంచి 5వ తేదీ లోపల 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారుల ఇంటి వద్దకే వెళ్లి ఎఫ్.పి షాప్ డీలర్లు కేటాయించిన సరుకులు అందజేయాలన్నారు. రేషన్ సరుకులు పంపిణీ సక్రమంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికుమార్, సిఎస్డిటి రామకృష్ణ, చౌక దుకాణం డీలర్ లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

### -గుంతకల్ రూరల్ సి.ఐ ప్రవీణ్ కుమార్



**రిపబ్లిక్ న్యూస్ , అనంతపురం ,గుంతకల్. జూన్ 3 :** జిల్లా ఎస్పీ పి జగదీష్ ఐ పి ఎస్ మేరకు మంగళవారంకసాపురం పోలీస్ స్టేషన్ లో రౌడీషీటర్ల కు గుంతకల్ రూరల్ సి.ఐ ప్రవీణ్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎలాంటి గొడవలు, అల్లర్లకు జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. ఏవైనా నేరాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు తెలిసిపోతుందని,ఆ సందర్భంగా తప్పు చేసినట్టు, నేరానికి ఒడి కట్టినట్లు రుజువైతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ రూరల్ సీఐ, కసాపురం ఎస్ఐ వెంకటస్వామి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం త్వరిత గతిన ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయాలి

### బిసి నాయకులు దాసరి నాగరాజు

**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం క్రీడలు జూన్ 3 :** నగరంలోని ఆర్ డి టి ప్రధాన కార్యాలయంలో మంగళవారం బిసి నాయకులు దాసరి నాగరాజు కనగానపల్లి , సిగిలిరేవు రామాంజనేయులు, తలారి రామమోహన్ మాంచో ఫెర్రర్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఆర్ డి టి సేవా కార్యక్రమాలపై మరియు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ పై చర్చించడం జరిగింది.





### ప్రభుత్వాలు త్వరిత గతిన ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయాలి

ఈ సందర్భంగా దాసరి నాగరాజు గారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలను విరివిగా అందించిన ఆర్ డి టి సేవలు ఆగిపోయే లాగా ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకపోవడం బాధాకరమని తెలియజేయడం జరిగింది. నిజంగా ఈ సేవలు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడితే ప్రజలంతా ఏకమై ప్రజా ఉద్యమంగా రూపు దాల్చుతుందని ఇలా జరగకముందే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు త్వరత గతిన ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయాలని అలా చేయని పక్షంలో ప్రజా ఆగ్రహం చెవి చూడాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది.

### ఉద్యమాలను ఉధృతం చేస్తాం

సిగిలిరేవు రామాంజనేయులు మాట్లాడుతూ ఆర్ డి టి సేవా కార్యక్రమాలపై ప్రజల్లోకి సాంస్కృతిక చైతన్యంతో వెళతామని. ప్రజా చైతన్యంలో తమ గళంతో ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సంస్థను కాపాడుకోవడం అనేది అందరి బాధ్యతగా తీసుకొని అన్నీ ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు , రాజకీయ నాయకులు రాజకీయాలకు అతీతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంత జిల్లాకి ఆర్డిటి ఒక వరం అని ఆర్,డి,టి,సంస్థ జిల్లాలో పేదలకు అనేక సేవా కార్యక్రమాలు , సహాయ సహకారాలు అందించడంతోపాటు ప్రకృతి విపత్తుల సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ సేవా కార్యక్రమాలను అందించింది. ఆర్డిటి సంస్థ ఎంతో మందికి విద్య వైద్యాన్ని , ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ మరోపక్క జిల్లాలో ఎంతోమంది క్రీడాకారులను తయారు చేసినటువంటి సంస్థగా పేరు గాంచింది. విద్య, వైద్యం,గృహ నిర్మాణం , క్రీడలు, వికలాంగుల సంరక్షణ , తల సేమియా రోగుల సంరక్షణ, బుద్ధి మాంద్యం, మానసిక వికలాంగులు, ఎయిడ్స్ రోగుల సంరక్షణ తదితర ఎన్నో సేవా కార్యక్రమాలను ఉమ్మడి అనంతపురం జిల్లా వాసులకు అందించిన గొప్ప సంస్థ ఆర్డిటి. స్వయం సహాయక సంఘాల పురోగతి, గ్రామీణ ప్రాంతాలలో చెక్ డాం ల నిర్మాణం,, రైతులకు పండ్ల మొక్కల పంపిణీ మొదలగు ఎన్నో సేవా కార్యక్రమాలు ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఎ నిధులు నిలిపివేత వల్ల ప్రజలకు ఆర్డిటి సంస్థను దూరం చేయడమే. ఈ కార్యక్రమంలో ఉప్పర పల్లి చందు,శేఖర్,నాగరాజు,జాన్ పాల్ ,కిరణ్ కుమార్ యాదవ్,రాము చెయ్యేడు,ఉప్పర పల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో రాజీ ఉండరాదు

### లోపా లు లేకుండా పథకాలను అమలు చేయాలి -ప్రవర్తన బాగుండాలి నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్






**అనంతపురం, జూన్ 03 ( రిపబ్లిక్ న్యూస్ )** పెన్షన్ల పంపిణీలో ఎలాంటి రాజీ ఉండరాదని, సచివాలయ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో పెన్షన్ల పంపిణీలో ఫీడ్ బ్యాక్ పై వెనుకబడిన మండలాల సచివాలయ ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ విషయమై సచివాలయ ఉద్యోగులు మనస్సాక్షి తో సరైన విధంగా పని చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ సమయంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటించి రియాలిటీ చెక్ చేస్తామని, ఎక్కడైనా నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను ఖచ్చితంగా అందించడం చేయాలని, ఎవరైనా చెట్టు కింద ఇస్తే చర్యలు తీసుకుంటామని, పెన్షన్ ఇచ్చేటప్పుడు డబ్బు తీసుకోవడం ఉండరాదని, సిబ్బంది ప్రవర్తన బాగుండాలని, లబ్ధిదారులకు నమస్కారం చేయాలని, ప్రభుత్వం మెసేజ్ ని వినిపించాలని, ఇందులో నిర్లక్ష్యం వహించరాదన్నారు. గ్రామస్థాయి అధికారులు చేసే పనులను చక్కగా చేసేలా డిఆర్డిఏ పిడి, డిపిఓలు దృష్టి పెట్టాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లో కూడా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందించడం, పెన్షన్ ఇచ్చేటప్పుడు డబ్బు తీసుకోవడం చేయరాదు, సిబ్బంది ప్రవర్తన బాగుండాలి అనే అంశాలను అమలు చేయాలని, ప్రభుత్వం ఇచ్చే దిశానిర్దేశాలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. వచ్చేనెల ఒకటో తేదీ ఇచ్చే పెన్షన్లను తాను తనిఖీ చేస్తానని, అలాంటి సమయంలో నిర్లక్ష్యంగా ఉంటే సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ, డీఆర్డీఏ పీడిపై చర్యలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో సరైన విధంగా పని చేస్తే ఎలాంటి చర్యలు ఉండవని, ఎలాంటి రాజీ లేకుండా బాగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శైలజ, డిపిఓ నాగరాజు నాయుడు, ఎంపీడీవోలు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి ..ప్రకాష్ రెడ్డికి మించిన వెన్నుపోటుదారులు లేరు

### ఓట్లు వేసిన పాపానికి ప్రజలకు నరకం చూపారు

### మీ చిల్లర రాజకీయలను ప్రజలు నమ్మరు -రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**రిపబ్లిక్ న్యూస్,అనంతపురంజూన్ 03 :** రాష్ట్రంలో జగన్ రెడ్డి ..ప్రకాష్ రెడ్డికి మించిన వెన్నుపోటుదారులు లేరనీ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహిస్తుండటం పై ఆమె తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు నెరవేర్చిందన్నారు. కానీ అసలు హామీలేవి నెరవేర్చలేదంటూ ప్రజల మనసులో అబద్ధాన్ని నాటే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ప్రజలకిచ్చిన ఎన్నో హామీలను తుంగలోకి తొక్కారన్నారు. వాస్తవంగా జగన్ రెడ్డి రక్తంలోనే వెన్నుపోటు ఉందని.. ఆయన తాత కాలం నుంచే ఇలాంటివి ఆకుటుంబానికి అలవాటన్నారు. కాంగ్రెస్ ని అడ్డంపెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీని స్థాపించాడన్నారు. బాబాయ్ కి గొడ్డలిపోటు, ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి ఇలా కుటుంబానికే వెన్నుపోట్లు పొడిచారన్నారు. మద్యపాన నిషేధం, మెగా డీఎస్సీ, అన్నక్యాంటీన్లు, బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు, అమరావతి విషయంలో ఇలా అన్నింటా



వెన్నుపోట్లు పొడిచింది మీరు కాదా అంటూ నిలదీశారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, గుంతల రోడ్లు పూడ్చివేత ఇలా చెబుతూ పోతే 70శాతం హామీల్ని నెరవేర్చామన్నారు.

**కార్యకర్తలకు, ప్రజలకు వెన్నుపోటుదారుడు ప్రకాష్ రెడ్డే**

2019ఎన్నికలకు ముందు ప్రకాష్ రెడ్డి ఏడ్చిన ఏడుపులు చూసి ప్రజలు ఓట్లు వేస్తే.. అటు సొంత పార్టీ కార్యకర్తలు, ఇటు ప్రజలను వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ప్రకాష్ రెడ్డేనని ఎమ్మెల్యే సునీత అన్నారు. అధికారంలో ఉండగా.. కార్యకర్తల్ని పట్టించుకోలేదు సరికదా.. వారి భూముల్ని కాజేసిన తోపు ప్రకాష్ రెడ్డి.. ఇప్పుడు ఎక్కడ శవం కనిపించినా.. దానిపై రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రకాష్ రెడ్డి గురించి వాస్తవాలు చెప్పాలంటే.. సొంత పార్టీ కార్యకర్తలను అడిగితే అన్ని వివరాలు చెబుతారన్నారు. గతంలో పేరూరు జలాశయంకు నీరు తెస్తానంటూ ప్రగల్భాలు పలికి.. కనీసం ఒక్క తట్టెడు మట్టి కూడా తీయని వెన్నుపోటు దారుడు ప్రకాష్ రెడ్డి అన్నారు. ఇప్పుడు హంద్రీనీవా కాలువ వెడల్పు చేస్తుంటే.. గ్రామాల్లోకి వెళ్లి రైతుల్ని రెచ్చగొడుతున్నారన్నారు. ఈ ప్రాంతానికి కరవు వస్తుందంటూ పైశాచికంతో మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రాప్తాడులో ఏర్పాటవుతున్న జాకీ పరిశ్రమను కమీషన్ల కోసం వెల్లగొట్టి.. ఈప్రాంత ప్రజలకు వెన్నుపోటు పొడిచింది కూడా ఆయనేనన్నారు. టీడీపీ హయాంలో రోడ్లు మంజూరైతే.. కమీషన్ల కోసం పనులు చేయకుండా అడ్డుకున్న వెన్నుపోటుదారుడు కూడా ప్రకాష్ రెడ్డేనన్నారు. ఇలాంటి వ్యక్తి నోటి నుంచి వెన్నుపోటు అనే మాట రావడం హాస్యాస్పదమన్నారు.

# లిటిల్ స్టార్స్ ట్రస్ట్ చైర్మన్కు గోల్డ్ స్టార్ ప్రతిభా సేవ పురస్కారం

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 3, (రిపబ్లిక్ న్యూస్)** కాకినాడ జిల్లా పిఠాపురం బొజ్జ వారి తోటలో లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు గుర్తించి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ చిక్కడపల్లి, త్యాగరాయ గాన సభ ఆడిటోరియంలో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ 8వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సినీ యాక్టర్ పృధ్వీరాజ్ , హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ అడిషనల్ డి.యస్.పి రామదాసు తేజవత్, టివి సీరియల్ యాక్టర్ నయ్ నీషా , టివి సీరియల్ యాక్టర్ మరియు యాంకర్ సుమీత్ , మెగా హెల్పింగ్ ఫౌండేషన్ శిరీషారెడ్డి చేతులు మీదుగా లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ టి.కామేశ్వరరావుకు గోల్డ్ స్టార్ ప్రతిభా సేవా పురస్కారాన్ని అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కామేశ్వరరావు మాట్లాడుతూ ఈ అవార్డు వల్ల తన బాధ్యత మరింత పెరిగిందని ఆయన అన్నారు.అవార్డు అందుకున్న ట్రస్ట్ చైర్మన్ కామేశ్వరరావును పలువురు అభినందించారు.



# కంచికచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో క్రికెట్ టోర్నమెంట్

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 3 (రిపబ్లిక్ న్యూస్)** కంచికచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కంచికచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి బాబు. క్రీడలు శారీరక దృఢత్వానికి మాత్రమే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా క దోహదం చేస్తాయని తల్లితండ్రులు చిన్నప్పటి నుండే పిల్లలను క్రీడల పట్ల ఆశక్తిని గమనించి ప్రోత్సహించాలని అన్నారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని చిన్ని గారి సహకారంతో ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య గారు నియోజకవర్గంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మైదానాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. క్రీడాకారులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు కోగంటి బాబు కు దుశ్శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు





# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 3 (రిపబ్లిక్ న్యూస్)** మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.కంచికచర్ల పట్టణంలో ఇస్లామియా దారుల్ ఉలూమ్ అరబ్బీ మదర్సా మరియు ఖాతమున్ మసీదును మైనారిటీ మత పెద్దలు, మైనారిటీ సోదర సోదరీమణులు, కూటమి నేతలతో కలిసి ప్రారంభించారు . ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారిని శాలువాతో సన్మానించారు.



# సయ్యద్ లియకాత్ అలీ గారి కుటుంబ సభ్యులకు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య పరామర్శ..

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్3 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ : నందిగామ పట్టణం కొత్త బస్టాండ్ సెంటర్ నందు మంగళవారం నాడు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి మరియు కూటమినేతలతో కలిసి లియకాత్ అలీ పార్థివదేహాన్ని సందర్శించి ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య.



# మోగుపర్తి నరసింహారావు కుటుంబ సభ్యులకు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య పరామర్శ..

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్3 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణం సీఎం రోడ్ పాత కరెంట్ ఆఫీస్ రోడ్డు నందు మంగళవారం నాడు మోగుపర్తి నరసింహారావు పార్థివ దేహాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి మరియు కూటమినేతలతో కలిసి సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన సానుభూతిని తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య.



# "అమలాపురంలో హనుమాన్ చాలీసా పారాయణతో ఆధ్యాత్మిక సందడి

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 3, (రిపబ్లిక్ న్యూస్)** 'కల్వకొలను చిత్తరంజన్ దాస్ స్మారక సేవా సంస్థకు' ధార్మిక అనుబంధ సంస్థ 'సనాతన ధర్మ వారధి' ఆధ్వర్యంలో, కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం, భూపయ్య అగ్రహారం శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో, సంస్థ వ్యవస్థాపకులు శ్రీ గురుదేవులు 'బ్రహ్మశ్రీ కల్వకొలను శ్రీరామచంద్ర మూర్తిచే సంకల్పిత కోటి హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం' లో భాగంగా, ఆదివారం సాయంత్రం లోకకళ్యాణార్థం, విశ్వ శాంతే సంకల్పంగా 'సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ' కార్యక్రమం నిర్వహించబడినది.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది భక్తులు హనుమాన్ చాలీసా పారాయణ, శ్రీ రామనామ భజనతో ఆ పరిసరాలు ఆధ్యాత్మిక సందడి నెలకొంది.ఈ సందర్భంగా, ఈనెల 8 వ తేదీ నుంచి 15 వరకు కోనసీమ జిల్లా ముంగండ గ్రామంలో శ్రీ చింతామణి గణపతి మందిరంలో నిర్వహించ తలపెట్టిన శ్రీ భాగవత ప్రవచన సప్తాహం కార్యక్రమ కరపత్రం విడుదల చేసారు.ఈ సందర్భంగా మిర్తిపాటి వేంకట రామయ్య సంస్థ కార్యక్రమాలను వివరిస్తూ, సంస్థ కార్యక్రమాలన్నీ కూడా కేవలం లోకకళ్యాణం, విశ్వశాంతే సంకల్పంగా నిర్వహిస్తున్నట్లు, కుల మత లింగ బేధం లేకుండా అందరూ పాల్గొనాలని మనవి చేసారు. వివరాల కోసం 'సంస్థ ఫోన్ నెంబర్లు 9494877070/9494877171' సంప్రదించవలసినదని, తూర్పు గోదావరి జిల్లాలో సంస్థ కార్యక్రమాలకు నిమిషకవి బాల సుబ్రహ్మణ్యం దంపతులు (9471518398) సమన్వయకర్తలుగా ఉంటారని కూడా తెలియచేసారు.ముంగండ శ్రీ భాగవత ప్రవచన సప్తాహం లో భాగంగా, ఈనెల 15 ఆదివారం ఉదయం 8 గంటల నుంచి లోకకళ్యాణార్థం శ్రీ రుక్మిణీ కళ్యాణం కార్యక్రమాన్ని కూడా సుసంపన్నం చేయవలసినదిగా పిలుపునిచ్చారు.హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం తరువాత తీర్థ ప్రసాదాల వితరణ జరిగింది.ఈ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో ఆచంట పవన్ కుమార్, గుళ్ళపల్లి వేంకటరాం, కూచిమంచి కృష్ణ , కూచిమంచి నాగమణి , పేరి వాణీ బృందం, వక్కలంక పద్మ బృందం, తదితరులు పాల్గొని కార్యక్రమం సుసంపన్నం అవడానికి విశేష కృషి చేశారు.



# అగ్ని ప్రమాదంలో దగ్ధమైన పరికరాలు, వస్తువులు మరియు ఇంటి సామాగ్రి తాలూకా అంచనాలను వేయండి.

## ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 3 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణం 6వ వార్డ్ గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు నందు సోమవారం నాడు తెల్లవారుజామున అగ్ని ప్రమాదం సంభవించిన తమ్మిశెట్టి ఎలమందయ్య స్వగృహాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు మరియు అధికారులతో కలిసి సందర్శించిన ఏపీ ప్రభుత్వ, విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు. తమ్మిశెట్టి ఎలమందయ్యా గారి కుటుంబ సభ్యులను పరామర్శించి అగ్ని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని అధికారులతో అగ్ని ప్రమాదం సంభవించిన ప్రదేశాలను సందర్శించి అగ్నిమాపక మరియు రెవిన్యూ అధికారులతో తంగిరాల సౌమ్య గారు మాట్లాడారు తక్షణమే సమన్వయంతో అగ్ని ప్రమాదంలో దగ్ధమైన పరికరాలు, వస్తువులు మరియు ఇంటి సామాగ్రి తాలూకా అంచనాలను తయారు చేయమని అధికారులను ఆదేశించారు.




# ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించండి...

# మీ విలువైన ప్రాణాలను కాపాడుకోండి.....!

## : సీఐ వైవిల్ నాయుడు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్3 (రిపబ్లిక్ న్యూస్)** సిపి రాజశేఖర్ బాబు ఉత్తరవుల మేరకు ట్రాఫిక్ ఏడిసిపి ఏవిఎల్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ఏసిపి తిలక్ పర్యవేక్షణలో హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నందిగామ పట్టణ శివారు వై జంక్షన్ దగ్గర ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుంచి రక్షణ పొందాలని నందిగామ పట్టణ సీఐ వై వి ఎల్ నాయుడు కోరారు. సీఐ వైవిల్ నాయుడు మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరిస్తే రోడ్డు ప్రమాదాలు జరిగిన చిన్న చిన్న గాయాలతో ప్రాణాలు రక్షించుకునే పరిస్థితులు ఉంటాయన్నారు. వేల రూపాయలు పెట్టి ఫోన్ కొంటున్నాము ఆ ఫోన్ కి మనం పోచ్ రెండు వందల రూపాయలు పెట్టి చాలా జాగ్రత్తగా చూసుకుంటున్నాము కానీ మన విలువైన ప్రాణాన్ని 1000 రూపాయలు ఖర్చు చేసి హెల్మెట్ ని ఎందుకు కొనలేకపోతున్నారు మీరు అని వాహనదారుల్ని అడిగారు. దయచేసి హెల్మెట్ కొని, తలకు ధరించి ప్రయాణం చేయండి అని కోరారు.



**ఫైన్ కట్టే బదులు హెల్మెట్ తలకు ధరించండి...!**

**:ట్రాఫిక్ ఎస్ఐ నరేష్**

వాహనదారుడు ఇంటి నుండి బయలుదేరేటప్పుడు వాహనంతో పాటు హెల్మెట్ తప్పనిసరి తలకు ధరించాలని ప్రమాదం జరిగే సమయంలో హెల్మెట్ తలకు గాయం కాకుండా కాపాడుతుందని ఈ విషయంపై పలుమార్లు అవగాహన కల్పించిన మార్పు రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫైన్ కట్టే బదులు హెల్మెట్ కొని తలకు ధరించమని కోరారు.



ప్రమాద సమయంలో తలకు దెబ్బలు తగలడం వల్ల ప్రాణాలను కోల్పోతున్నారని దీనికి హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణం

**:అసిస్టెంట్ వెహికల్ వెహికల్ ఇన్స్పెక్టర్ పూర్ణిమ**

నందిగామ అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ పూర్ణిమ మాట్లాడుతూ నేటి యువత వేగానికి ఇచ్చిన విలువ ప్రాణాలుకు, హెల్మెట్ ధరించేందుకు ఇవ్వడం లేదని, మరికొందరు ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడంతో ప్రమాదాలు బారిన పడుతున్నారని దయచేసి ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని లేనిచో చర్యలు తప్పవని చెప్పారు.

# మార్క్ఫెడ్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్3 (రిపబ్లిక్ న్యూస్)**మార్క్ ఫెడ్ ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.జిల్లాస్థాయిలో కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ ప్రత్యేక సెల్లో మార్క్ ఫెడ్ ఏర్పాటు చేసిన స్టాల్ను మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై ఈ ప్రత్యేక సెల్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా రైతులకు ఎరువుల కొరత లేకుండా బఫర్ గోడౌన్ లలో నిలువ చేయడం, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పంట కొనుగోలు చేయడం, కొనుగోలు చేసిన పంటలను ఆన్లైన్ యాప్ ద్వారా విక్రయాలు చేయటం, నాణ్యమైన పశుదాణా తయారీ, నంది గోల్డ్ బ్రాండ్ ద్వారా విక్రయాలు చేయటం చేయడం, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులను సరైన ధరలతో అందుబాటులో ఉంచడం తదితర సేవలను రైతులకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త సాకారం దిశగా ఔత్సాహికులను సరికొత్త ఆలోచనలతో పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ సెల్ అవసరమైన సహాయసహకారాలు అందిస్తుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.స్టాల్ పరిశీలనలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, మార్క్ఫెడ్ ఎం.నాగమల్లిక ఉన్నారు.

# మనస్తాపం చెంది మహిళా ఆత్మహత్య

**అవుకు జూన్ 3 రిపబ్లిక్ న్యూస్**

భర్త తాగుడుకు భానిసైనాడని మనస్థాపం చెందిన భార్య ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. ఎస్సై రాజారెడ్డి తెలిపిన వివరాల మేరకు అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన సుద్దల శిరీష (26) భర్త సుద్దల వెంకటేశ్వర్లు తాగుడుకు బానిసైనాడు అని గ్రామంలో పలువురు చిన్న చూపుగా చూస్తున్నారని మనస్థాపం చెందిన భార్య జీవాల రేకుల షెడ్డు కు లుంగీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈమెకు ఇద్దరు కుమారులు ఒక కూతురు సంతానం ఉండేది. మృతురాలు తల్లి రామేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజారెడ్డి వెల్లడించారు.

# స్వర్గీయ దేవినేని వెంకటరమణ, ప్రణీత 26వ వర్ధంతి




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్3 (రిపబ్లిక్ న్యూస్)** రేపు అనగా జూన్ 4 బుధవారం ఉదయం 11 గంటలకు నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్ నందు స్వర్గీయ దేవినేని వెంకటరమణ, ప్రణీత 26వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం మరియు సంతాప సభ జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొనేదరు. కావున తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, దేవినేని వెంకటరమణ అభిమానులు, ప్రజలందరూ పాల్గొని ఈ కార్యక్రమానికి జయప్రద చేయవలసిందిగా కోరుతున్నాము.

# డా. బి ఆర్ అంబేడ్కర్ కొందరివాడు కాదు.. అందరివాడు.

**- ఆయన ముందు చూపుతోనే తెలంగాణ స్వరాష్ట్రం సాధ్యమైంది - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**




**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 03( రిపబ్లిక్ న్యూస్)**
డా. బి ఆర్ అంబేడ్కర్ కొందరివాడు కాదు. బడుగు బలహీన వర్గాల వారందరి వాడని, తెలంగాణ రాష్ట్ర సాధన డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ ముందు చూపుతో రచించిన రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ద్వారానే సాధ్యమైందని, స్వరాష్ట్ర సాధన కోసం ముందు చూపుతో రాజ్యాంగాన్ని పొందుపరిచిన మేధావి మన అంబేద్కరుడని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లె గ్రామంలో మంగళవారం నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి తో కలిసి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూడా. బి ఆర్ అంబేద్కర్ దేశంలో ఉన్న అన్ని వర్గాల వారికి సమ న్యాయం, సమాన అవకాశాలు చేకూర్చే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని, అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా డా. భీమ్‌రావ్ అంబేద్కర్ స్మృతికి నివాళులర్పిస్తూ, ఆ మహనీయునికి ‘ భారతరత్న ‘ అవార్డును అందజేయడం జరిగిందనీ, తెలంగాణ ఏర్పాటు కలను సాధ్యం చేసింది అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేననీ, ముందుచూపుతో ఆయన రచించిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ స్వరాష్ట్ర సాధన కల సహకారమైందని వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, జగిత్యాల జిల్లా దళిత సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముందుగానే ఖరారైన అధ్యక్షులు... నామమాత్రంగా దరఖాస్తులు

**- ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆరోపణ**




**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 03( రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రవ్యాప్తంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన సత్తా చాటడం కోసం పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకం చేపట్టిన విషయం విధితమే. కాగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక బ్రాహ్మణ సంఘంలో మంగళవారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎన్నికల పరిశీలకులు కత్తి వెంకటస్వామి, వైద్య అంజన్ కుమార్ ల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు మండలాలకు నూతన అధ్యక్షులు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులకు ఆసక్తి గల వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సంస్థాగతంగా పార్టీ బలోపేతంగా ఉంటేనే మనం బలంగా ఉంటామని, గ్రామ స్థాయి, మండల స్థాయి అధ్యక్షులుగా ఎవరు పోటీ చేయాలనుకున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని, దాని ప్రకారం పరిశీలకులు వారి వివరాలు సేకరించి, అధిష్టానం సూచన మేరకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, ప్రతి కార్యకర్త అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని వెల్లడించారు. కాగా ఈ సమావేశంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పెదవి విరిచారు. ముందుగానే అధ్యక్షులను ఖరారు చేసుకుని, తూతూ మంత్రంగా, నామ్ కే వాస్తే గా దరఖాస్తులు స్వీకరించడం, ఓ రకంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అవమానించడమేనని వాపోయారు. అంతేకాకుండా సమావేశ స్టేజీపై ఫ్లెక్సీలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫోటో లేకుండానే ముందుగా ప్రచురించి, తర్వాత పాత ఫ్లెక్సీ లోని ఫోటోని కత్తిరించి అంటించారని, ఎంపీ గడ్డం వంశీకృష్ణను అవమానించడం ఎంతవరకు సమంజసమ ని ఎంపీ వర్గీయులు ఆరోపించారు.
ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడు గ్రామసర్పంచ్ ఇచ్చిన పిర్యాదుకు వివరణ ఇస్తూ తహసిల్దార్ జి.సుభద్రమ్మకు వినతి పత్రం సమర్పించిన రేషన్ డీలర్లు




**పాములపాడు జూన్ 3 రిపబ్లిక్ న్యూస్:-**
మండల కేంద్రమైన పాములపాడులో సోమవారం నాడు గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ తహసీల్దార్ జి. సుభద్రమ్మ కు ఇచ్చిన పిర్యాదుకు వివరణ ఇస్తూ రేషన్ డీలర్లు నాగభూషణం పద్మావతి చేసే కుమారి లు వినతి పత్రం సమర్పించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు మేరకు,జూన్-1న రేషన్ సరుకులు పంపిణి చేయాలని అధికారులు మాకు ఆదేశాలు పంపించారు. ఆదివారం ఉదయం ప్రారంభించాలని కోరడంతో, సెలవు దినం కావున యధావిధిగా పాతపద్ధతిలోనే పంపిణి చేపట్టామని తహసిల్దార్ కు వివరణ ఇచ్చారు. మా రేషన్ దుకాణాల దగ్గర జూన్ 1వ తేదీన కార్డు దారులు అధిక సంఖ్యలో ఉన్నందున ప్రజలకు ఇబ్బంది కలగకుండా రేషన్ పంపిణి చేపట్టామని తెలియజేశారు. అయితే సర్పంచ్ పిలవలేదని, ప్రోటోకాల్ పాటించలేదని పిర్యాదు చేశారు, మాకు సర్పంచ్ అంటే చాలా అభిమానం ఉందని అన్నారు. గ్రామ సర్పంచ్ చేసే అభివృద్ధి పనులను మేము చూసి చాలా సంతోష పడుతున్నామన్నారు. మేము గ్రామ సర్పంచు గురించి ఎటువంటి వివాదస్పద వ్యాఖ్యలు చేయలేదన్నారు. ఎవరో సరిపోని వారు మా గురించి చెడుగా చెప్పారన్నారు. అయితే రేషన్‌డీలర్లుగా మేము తెలుపునది ఏమిటంటే, ఇలాంటి పొరపాటు మల్లి పునరావృతం కాకుండా చూసుకుంటామని డీలర్లు నాగభూషణం, పద్మావతి, శేషకుమారి అయిన మేము తహసీల్దార్ జి.సుభద్రమ్మ కు పిర్యాదు కు బదులుగా వివరణ ఇస్తూ తెలియజేశారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**రైతు భూ సమస్యలను పరిష్కరించుకోండి**

**యాలాల మండల తాసిల్దార్ వెంకటస్వామి**




**యాలాల 3 జూన్ (రిపబ్లిక్ న్యూస్)**
భూమి ఉన్న ప్రతి రైతుకు తమ హక్కులను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అందుకు రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని యాలాల మండల తహసిల్దార్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం యాలాల మండలంలో మొదటిరోజు లక్ష్మీనారాయణ పూర్, విశ్వనాధ్పూర్ గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సులో యాలాల మండల తహసిల్దార్ వెంకటస్వామి హాజరయ్యారు. సందర్భంగా రైతుల నుంచి పలు ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం తహసిల్దార్ వెంకటస్వామి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రైతుల కోసం భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. భూమి ఉన్న రైతులకు హక్కులను కల్పించేందుకు ఈ చట్టం పని చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు భూ సమస్యలు ఏమైనా ఉన్నా ఈ రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేయవలసిందిగా తెలిపారు. ఈ సదస్సులు మండలంలో 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు వివిధ గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భూ సమస్యలకు పరిష్కార మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కిరణ్ కుమార్, మండల ఆర్ ఐలు వేణు, నాగార్జున రెడ్డి ,జూనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ మరియు శేఖర్ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ రావు**

**- రెండు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పత్రాల పంపిణీ**




**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 03(( రిపబ్లిక్ న్యూస్)** పేద ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మెట్ పల్లి మండలం బండలింగాపూర్, జగ్గాసాగర్ గ్రామాల్లో మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం గ్రామానికి 10 ఇండ్లను కూడా మంజూరు చేయలేక పోయిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే సుమారు ఒక గ్రామానికి జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే పేదవారు కూడా సన్న బియ్యం తో కడుపునిండా తినాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమం కోసం బియ్యం పంపిణీ

**ఒకేసారి 3నెలల రేషన్ అందిస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**తాండూరు బీజేపీ నేతలు బియ్యం పంపిణీని పరిశీలించిన బీజేపీ నాయకులు**




**వికారాబాద్ 3 జూన్ (రిపబ్లిక్ న్యూస్)**
పేద ప్రజలకు ఇబ్బంది కలగకుండా వారి సంక్షేమం కోసం కేంద్రం ప్రభుత్వం ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేస్తోందని బీజేపీ నేతలు పేర్కొన్నారు. గరీబ్ కళ్యాణ్ యోజన కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పేదలకు జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తుంది. ఈ పంపిణీని మంగళవారం తాండూరు పట్టణంలో ఉన్న రేషన్ బియ్యం పంపిణీనినీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం బిజెపి నాయకులతో కలిసి పలు రేషన్ దుకాణాలను సందర్శించారు. ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీని ఏ విధంగా జరుగుతుంది లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ పేదల ప్రజల బాగుకోసం వారి సంక్షేమ కోసం నిరంతరం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మోడి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. కరోన కష్టకాలంలో కూడా పేద ప్రజల సంక్షేమం కోసం బియ్యం పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు అలాగే రానున్న వర్షాకాలం విపత్తుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడి పేద ప్రజల సంక్షేమం కోసం ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోరే ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని అన్నారు ఇకనైనా ప్రజలు గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మల్లేశ్ యాదవ్,కార్యదర్శి బంటారంభద్రేశ్వర్, పట్టణ ఉపాధ్యక్షులు కందనెల్లి సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శి మిట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి పనులను త్వర త్వరగా పూర్తి చేయాలి

**వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ కుమార్ -పలు అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్**




**తాండూరు,3 జూన్ (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేకాధికారి సుధీర్ కుమార్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం తాండూరు మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆయన మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు మణిపాల్, ఖాజా తదితరులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు పట్టణంలో 15 ఆర్థిక సంఘం నిధులు, నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగిందని తెలిపారు. కొన్ని పనులు నిధుల విషయంలో టెక్నికల్ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రధాన రోడ్ల పై ఆక్రమణ చేస్తే నోటీసులు అందించి తొలగించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శానిటరి ఇనుస్పెక్టర్ ఉమేష్ కుమార్. టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత వైద్యం అందించాలి

# రోగుల నుండి డబ్బు వసూలు చేస్తే చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 3)**
డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని, రోగుల నుండి డబ్బు వసూలు చేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆసుపత్రి యాజమాన్యాలను హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్టీఆర్ వైద్య సేవకు సంబంధించి ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు ఉచితంగా వైద్యం అందించే పథకమని, రోగుల నుండి డబ్బు తీసుకోవడం సముచితం కాదని హితవు పలికారు. ఆసుపత్రి యాజమాన్యాలు రోగుల నుండి డబ్బు తీసుకుంటున్నట్లు ఐ వి ఆర్ ఎస్ ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణలో తేలిందన్నారు.. నగరంలోని సంజీవిని హాస్పిటల్, సుఖీభవ హాస్పిటల్, కర్నూలు హార్ట్ అండ్ బ్రెయిన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లలో ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగుల నుండి డబ్బులు తీసుకుంటున్నట్లు ప్రజల నుండి ఎక్కువ ఫిర్యాదులు అందాయన్నారు. ఈ హాస్పిటల్ లపై ఫిర్యాదులు నిజమా, కాదా అని ఎంక్వయిరీ చేయాలని, నిజమైతే వీటిని డీఎంపానెల్ మెంట్ చేయాలని కలెక్టర్ డి ఎం హెచ్ వో ను ఆదేశించారు. ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ ఆసుపత్రుల యాజమాన్యాలకు సూచించారు.. ఆయా ఆస్పత్రుల్లో రోగుల నుండి డబ్బు తీసుకుంటున్నారా అని రోగుల నుండి ఫీడ్బ్యాక్ తీసుకోవాలని కలెక్టర్ యాజమాన్యాలకు సూచించారు.. ఎన్టీఆర్ వైద్య సేవ కింద మందులను బయట తీసుకోవాలని రాయకూడదని, ఉచితంగా ఆస్పత్రులే ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. రోగి డిశ్చార్జ్ అయిన తర్వాత కూడా ఆరోగ్య పరిస్థితులను ఫాలోఅప్ చేయాలని, అలాగే ఫాలో అప్ మెడిసిన్స్ కూడా ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.. ఆసుపత్రులపై వస్తున్న ఫిర్యాదులకు సంబంధించి డిఎంహెచ్ఓ, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ నెలలో ఒకసారి సమావేశం నిర్వహించుకొని ఫిర్యాదులపై వివరణ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డా.ఎంవిఎన్ఎస్వి.భాస్కర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, ఇన్చార్జి జిజిహెచ్ సూపరింటెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఇంఛార్జి డిసిహెచ్ఎస్ డా.రామకృష్ణ, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ నగర్ నందు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**సరైన ధ్రువపత్రాలు లేని ఐదు మోటార్ సైకిల్లు స్వాధీనం**

**శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు పోలీసులు అండగా ఉంటారనే భరోసా కల్పించేందుకు కార్డెన్ సర్చ్ ఆపరేషన్**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**









**నంద్యాల క్రైం, జూన్ 3, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణ కేంద్రంలోని వైయస్ఆర్ నగర్ నందు నంద్యాల తాలూకా ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారుజామున స్థానిక పోలీసులు, క్యూఆర్టీ సిబ్బంది బృందాలుగా ఏర్పడి కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తాలూకా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వైయస్ఆర్ నగర్ నందు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని ఇందులో అనుమానితులు, నేరచరిత్ర గలవారు, రౌడీ షీటర్ల ఇళ్లని తనిఖీచేసి సరైన ధ్రువపత్రాలు లేని ఐదు బైక్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సరైన పత్రాలు లేని వాహనాలను కొనడం, తాకట్టు పెట్టుకోడం, దొంగలించడం లాంటి పనులు చేయరాదని,గంజాయి రవాణా ,విక్రయం లాంటి నేరాలు చేస్తే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలపై అప్రమత్తంగా ఉండాలని రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ క్రైమ్ నేరాలు మొదలగు వాటిపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలియజేశారు.రాత్రి వేళలో అనవసరంగా బయట తిరిగితే బౌండ్ ఓవర్ కేసులు పెడతామని రౌడీషీటర్ల మీద, సస్పెక్ట్ షీటర్ల కదలికల మీద గట్టి నిఘా ఉంచడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు ఈశ్వరయ్య, వంశీధర్, చాంద్ బాషా, సబ్-ఇన్స్పెక్టర్లు ధనమ్మ, నజీర్‌లు పాల్గొన్నారు.

# పెద్దల చేతుల్లోని భూములను పేదలకు పంచాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు**



**మహానంది, జూన్ 3, (రిపబ్లిక్ న్యూస్):** మహానంది మండలంలో వేలాది ప్రభుత్వ భూములను ఆక్రమణదారులు ఆక్రమించుకొని అనుభవిస్తున్నారని, వాటిని పేదలకు పంచాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డీటీ కామేశ్వరరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. బుక్కాపురం వద్ద ప్రభుత్వ భూములను గతంలో పేదలకు ఇలా పట్టాలుగా ఇచ్చారని, అయితే కొందరు పెద్దలు రెవెన్యూ శాఖ అధికారుల సహకారంతో దర్జాగా అనుభవిస్తున్నారని ఆరోపించారు. వాటిని పేదలకు పంచకపోతే త్వరలో భూ పోరాటం కార్యక్రమం చేసి ఎర్రజెండాలు పాతి పేదలకు పంచుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సామేలు పాల్గొన్నారు.

# మహానందిలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి పూజలు

**- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన మహానంది ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి**





**మహానంది, జూన్ 3, (రిపబ్లిక్ న్యూస్)** మహానందీశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరిహరనాథ శర్మ, కుటుంబ సభ్యులు పూజలు చేశారు. స్వామి, అమ్మవారి దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హరిహరనాథ శర్మ మహానందీశ్వర స్వామికి అభిషేకం, శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేపట్టారు. దర్శనం అనంతరం స్థానిక ఆశీర్వచన మండపంలో వేదపండితులు జస్టిస్ హరిహరనాథ శర్మను సన్మానించి స్వామి, అమ్మవారి ప్రసాదాలు, మెమొంటో అందజేశారు. ఆయన వెంట మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన రెయిన్బో స్కూల్

**ప్రతిభలో పుట్టినిల్లు రెయిన్బో స్కూల్ -విజయానికి చిరునామా దేవనకొండ రెయిన్బో స్కూల్**

**దేవనకొండ జూన్ 3 (రిపబ్లిక్ న్యూస్) :** దేవనకొండలోని రెయిన్బో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్షల్లో అద్భుత విజయాలు సాధించారు. పదవ తరగతిలోను 10మంది విద్యార్థుల్లో 9 మంది ఉత్తీర్ణత సాధించగా వివిధ ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో 10 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిలో బి. రెహానా ఒకేసారి మూడు గురుకులాల్లో సీట్లు సాధించడం విశేషంగా నిలిచింది. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎం. వర్షిత్ (490), పీ. అబ్దుల్ (452), జి. శంకర్ (391), పీ. ఆరీఫ్ (388), ఎస్. జమీల్ (365), పీ. షరీఫ్ (337), జి. కార్తిక్ (321), జి. భార్గవ్ కుమార్ (319), బి. ప్రకాశ్ (279). గురుకులల్లో ఎంపికైన విద్యార్థులు బి. రెహానా (మూడు గురుకులల్లో), పీ. మైతిలి (ఏపీఆర్ఎస్ ,బనవాసి), జి. సాయి కీర్తనా (ఎంజెపీ ,డోన్), డీ. అఫ్రీన్ (ఏపీఆర్ఎస్, కర్నూలు), డీ. అస్మా (ఏపీఆర్ఎస్, కర్నూలు), డీ. దావూద్ (ఏపీఆర్ఎస్, కర్నూలు), పీ. నజీర్ (ఏపీఆర్ఎస్, కర్నూలు), పీ. షంసీర్ (ఏపీఆర్ఎస్ ,కర్నూలు), పీ. నుస్సైర్ (ఏపీఆర్ఎస్,




కర్నూలు), ఎం. విద్యాసాగర్ (ఏపీఎస్డబ్ల్యూఆర్ఎస్ ,రామాపురం). గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ అభివృద్ధి చెందుతున్న గ్రామీణ ప్రాంత పాఠశాల నుండి ఈ స్థాయిలో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పేరుపొందిన గురుకులాల్లో ప్రవేశం సాధించడం ఒక అరుదైన ఘనతగా నిలిచింది. తల్లిదండ్రుల సమర్థమైన సహకారం, టీచింగ్ స్టాఫ్ నిబద్ధత, విద్యార్థుల నిరంతర కృషి వంటి మూడు మూలస్తంభాల సమన్వయమే ఈ విజయాలకు ప్రధాన కారణమని స్కూల్ యాజమాన్యం పేర్కొంది. ప్రతి విద్యార్థిలోని ప్రత్యేకతను గుర్తించి, దానికి అనుగుణంగా శిక్షణ ఇవ్వడంలో రెయిన్బో స్కూల్ అనుసరించిన విద్యా మార్గదర్శకాలు ఈ ఫలితాల రూపంలో స్పష్టంగా ప్రతిఫలించాయి. ఈ విజయాలు రెయిన్బో స్కూల్ యొక్క విద్యా విలువలను, నిబద్ధతను, మరియు ఉత్తమ అధ్యాపన విధానాలను ప్రతిబింబిస్తున్నాయి స్కూల్ యాజమాన్యం తెలియజేశారు. విద్యార్థుల విజయంలో స్కూల్ కరస్పాండెంట్ అల్లిపీర, హై స్కూల్ హెడ్‌మాస్టర్ రవి, ప్రైమరీ హెడ్‌మిస్ట్రెస్ విశాలాక్షి, టీచింగ్ స్టాఫ్ అందరూ గర్వంగా హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయిలో ఉండే పాఠశాలల్లో కూడా ఈ తరహా అద్భుత ఫలితాలు సాధించవచ్చు అనే సజీవ ఉదాహరణగా రెయిన్బో స్కూల్ నిలిచిందని విద్య అనేది భవిష్యత్ పునాది. మా విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉండాలని కోరే ప్రతి తల్లిదండ్రి ఆశయానికి న్యాయం చేయాలనే దృఢ సంకల్పంతో రెయిన్బో స్కూల్ ముందుకు సాగుతోందని గ్రామీణ ప్రాంతాల్లోనూ శ్రేష్ఠ విద్య అందించగలమనే నమ్మకంతో మేము ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని వారు తెలిపారు.

# జేఈఈ అడ్వాన్స్ లో 199 ర్యాంకు సాధించిన పత్తికొండ విద్యార్థి

**పత్తికొండ:::- ప్రతినిధి, జూన్ 3 (రిపబ్లిక్ న్యూస్)**



ప్రకటించిన జేఈ అడ్వాన్స్ జాతీయ స్థాయిలో పత్తికొండకు చెందిన కప్పట్రాళ్ల చెన్నకేశవులు ఏకంగా 199 వ ర్యాంకు సాధించి ఔరా అనిపించుకున్నాడు. కర్నూలు జిల్లా పత్తికొండ గ్రామానికి చెందిన చెన్నకేశవులు జేఈఈ అడ్వాన్స్ ఆల్ ఇండియా స్థాయి ఓపెన్ క్యాటగిరిలో 199 ర్యాంకు సాధించాడు. అలాగే కమ్యూనిటీ కేటగిరి కోటాలో 29 ర్యాంకు సాధించాడు. 2025లో ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఆల్ ఇండియా స్థాయిలో 206 ర్యాంక్ సాధించి ప్రతిభ చాటాడు. ఐఐటీ ముంబైలో కంప్యూటర్ సైన్స్ చేయడం తన లక్ష్యమని విద్యార్థి కప్పట్రాళ్ల చెన్నకేశవులు తెలిపాడు. విద్యార్థి ప్రతిభ పట్ల స్థానికుల నుండి హర్షాతిరేకాలు వ్యక్తపరుస్తూ, అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థి తల్లిదండ్రులు కళ్యాణి కుమారి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని కాగా తండ్రి రమేష్ హెల్త్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్నాడు.

# సీజనల్ వ్యాధులపై గర్భవతులకు అవగాహన కల్పించాలి




**కర్నూలు, ప్రతినిధి జూన్ 3 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు లో యుపిహెచ్?సి %-% ఎర్రబురుజు లో నిర్వహించిన ఆశా సమీక్షా సమావేశములో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శాంతికళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశా డే కు సంబందించిన ఎజెండా అంశాలలో బాగంగా, ఆశా యాప్ నందు అర్హులైన దంపతుల సేవలు , ఐరన్ మాత్రల పంపిణీ , విటమిన్ ఎ ద్రావణ పంపిణీ , నవజాత శిశు సేవల వివరాలను క్రమం తప్పక అప్లోడ్ చేయాలని సీసనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ , డయేరియా మొదలైన వాటి గురించి అవగాహన కల్పించాలని గర్భవతులకు 4 వ నెల నుండి ప్రసవానతరం బిడ్డకు ఒక సం%××% వయస్సు వచ్చు వరకు మాతా శిశు ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కొరకు 01244451660 నెంబర్ నుండి వచ్చు కిల్కారి మేసేజ్ ల గురించి అవగాహన కల్పించాలని పట్టణ ఆరోగ్య కేంద్రం నందలి ఉచిత ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించి, వారు ఓ. పి సేవలకోరకు వచ్చేటప్పుడు ఆధార్ నెంబర్, మరియు ఫోన్ నెంబర్ తీసుకొని వచ్చేటట్లు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అసంక్రమిత వ్యాధుల ( ఎన్?సిడి 3.0 ) పై సర్వే త్వరితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో డిపిఎంఒ డాక్టర్ ఉమా , డెమో శ్రీనివాసులు శెట్టి, డిపిఒ విజయరాజు , వైద్యాదికారి డాక్టర్. తేజశ్రీ , డిప్యూటీ డెమో చంద్రసేకర రెడ్డి , ఆరోగ్య విద్యా భోదకురాలు పద్మావతి , ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో లోపించిన పారిశుధ్యం

**కాగితాలకే పరిమితమైన డ్రై డే**

**దుర్వాసనతో అల్లాడుతున్న ప్రజలు**

**కొరవడిన ఉన్నాతాధికారుల పర్యవేక్షణ**






**బండి ఆత్మకూరు , జూన్ 3,( రిపబ్లిక్ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం పడకేయడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మురుగునీటి కాలువలు శుభ్రం చేయకపోవడం, ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతూ దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. ఫలితంగా ప్రజలు మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడి మంచం పాలవుతున్నారు. ప్రస్తుతం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ పారిశుద్ధ్య నిర్వహణపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా మండలంలోని లింగాపురం, సింగవరం గ్రామాల్లో రోడ్ల పైన ఎక్కడపడితే అక్కడ మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ ఇళ్ళ ముందు మురుగు నీరు నిల్వ ఉంటుందని లింగాపురం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు విన్నవించిన అధికారులు మురుగునీటి సమస్యను పరిష్కరించే చర్యలు చేపట్టడం లేదని వారు మండిపడుతున్నారు. ఈ విధంగా ప్రజలు అవస్థలు పడుతున్న నేపథ్యంలో పంచాయతీ అధికారులు ఎప్పుడో ఒకసారి ఏదో మొక్కుబడిగా బ్లీచింగ్ పౌడర్, సున్నం చల్లి మమ అనిపిస్తున్నారు. కొరవడిన జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కారణంగా క్షేత్రస్థాయిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం పూర్తిగా పడకేసింది. కేవలం అధికారులు వచ్చి గ్రామాల్లో ఫోటోలకు ఫోజులిచ్చి ఆ ఫోటోలను ఉన్నతాధికారులకు అప్లోడ్ చేసి వెళ్లడమే తప్ప క్షేత్రస్థాయిలో వారు చేసేది ఇసుమంతైనా కనిపించదు. దీనికి తోడు లింగాపురంలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త కుప్పలు వేసి వ్యర్థాలకు నిప్పు పెట్టడం వంటి పనులు చేస్తున్నారు. వీటి ఫలితంగా గ్రామాల్లో ఎక్కడ చూసినా పారిశుధ్యం లోపించి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. లింగాపురం గ్రామంలోని దళిత కాలనీలో మురుగు కాలువలు పూర్తిగా వ్యర్థాలతో నిండి మురుగునీరు ఎక్కడికి ఎక్కడ నిల్వ ఉంటుంది. అలాగే కోలాయి పైపు లైన్ సైతం మురుగు కాలువల మీదుగానే ఉండడంతో ఒకపక్క మురుగునీరు అక్కడే కొళాయి నీరు పట్టుకోవాల్సి వస్తుంది. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన మురుగునీటి సమస్యకు పరిష్కారం చూపకపోవడంతో కాలనీవాసులు పేరుకుపోయిన మురుగునీటి వ్యర్థాల మధ్య నివాసం ఉండాల్సి వస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే అస్తవ్యస్తంగా తయారైన మురుగు కాలువలకు శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మృతి చెందిన న్యాయవాదుల కుటుంబాలకు పరిహారం

**రూ. 92 లక్షలు విడుదల చేసిన ప్రభుత్వం**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ వెల్లడి**

**అమరావతి జూన్ 3( రిపబ్లిక్ న్యూస్) :**

రాష్ట్రంలో మరణించిన 23 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం రూ.92 లక్షల మ్యాచింగ్ గ్రాంట్ ఏపీ అడ్వకేట్స్ సంక్షేమ నిధి కి విడుదల చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మరణించిన ఒక్కొక్క న్యాయవాది కుటుంబానికి రూ. 4 లక్షలు చొప్పున వారి నామినీలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ పర్యవేక్షణలో మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు సంబంధించిన నామినీలకు పరిహారం మొత్తాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి ఫరూక్ తెలిపారు.

# తుని రైలు దగ్గం కేసులో సర్కార్ కక్షసాధింపు చర్య

**● కావాలనే హైకోర్టుకు వెళ్లే యోచన ● కాపులంటే చంద్రబాబుకు పడదు: అంబటి**

**అమరావతి,:** 2014 - 19 మధ్య కాలంలో జరిగిన తుని రైలు దగ్ధం కేసులో కాపు నేత ముద్రగడ పద్మనాభం సహా మరో 40 మందిపై అప్పట్లో కేసు నమోదైందని.. ఆ తర్వాత సరైన సాక్ష్యాలు లేకపోవటంతో కోర్టు కొట్టివేసిందని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు.. అప్పటి ఘటనపై తాజాగా ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లాలనుకుందని చెప్పారు.. సీఎం చంద్రబాబుకు కాపులు అంటే ఎందుకంత కోపం..? అని ప్రశ్నించారు. కాపులను బీసీల్లోకి చేరుస్తామని మ్యానిఫెస్టోలో పెట్టిన చంద్రబాబు.. ఇప్పుడు ఈ అంశంపై పట్టించుకోవడం లేదన్నారు. కాపులను బీసీల్లో చేర్చాలను ముద్రగడ పద్మనాభం నిరసనలకు ఆందోళన చేపట్టారని.. తునిలో భారీ బహిరంగ సభ జరిగిందన్నారు.. సభ తర్వాత రైల్వే ట్రాక్ పై రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ తగులబడిందని వెల్లడించారు. రైలును కాపులే తగులబెట్టారని అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు..ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులపై కేసులు పెట్టి వేధించారని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు.. అప్పట్లో తాను, దాసరి నారాయణరావు, చిరంజీవి, బొత్స వంటి కాపు నేతలు హైదరాబాద్ లో సమావేశమయ్యామన్నారు.. వంగవీటి రంగాను కోల్పోయినట్లు- ముద్రగడను కోల్పోకూడదని గట్టిగా తీర్మానించుకున్నట్లు- తెలిపారు.. చంద్రబాబు ముద్రగడపై కక్షయ కట్టి కేసులు పెట్టారని.. నిరసన కార్యక్రమాలపై పెద్ద ఎత్తున కేసులు పెట్టారన్నారు.. జగన్ సీఎం అయిన తర్వాత కాపు ఉద్యమకారుల మీద పెట్టిన కేసులు మొత్తం తీసివేయించారని చెప్పారు.. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఆ కేసుపై అప్పీలు చేయాలని జీవో ఇచ్చినట్లు తెలిపారు. కొట్టివేసిన కేసులు తిరగతోడాలని చూడటం దుర్మార్గమని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు. కాపు ప్రజానీకంతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తాం.. ఇది అరాచకమైన కార్యక్రమమని గుర్తు చేస్తున్నాం.. చంద్రబాబు, హోంమంత్రికి తెలియకుండా ఆ అప్పీలు ఆపివేస్తూ జీవో ఇచ్చారా.. అలా వచ్చి ఉంటే వాళ్ళంత అసమర్థులు మరొకరు ఉండరు.. ఎందుకు సంతకం పెట్టారు.. ఎందుకు వద్దన్నారు..

# అనుమతులు నిల్లు అడ్మిషన్లు ఫుల్లు

## ఈ విద్యాసంస్థలలో అమ్మవడి అడియాసే -మాముళ్ల మత్తులో విద్యాశాఖ అధికారులు

## చక్రం తిప్పుతున్న మాజీ విద్యాశాఖాధికారి




**నంద్యాల జూన్ 3 రిపబ్లిక్ న్యూస్**

జిల్లా కేంద్రం నంద్యాల పట్టణంలో ఎన్నో విద్యా సంస్థలు హైస్కూల్ అనుమతులు లేకుండానే ఐఐటి, ఒలింపియాడ్ అంటూ భారీ ప్రకటనలు ఇస్తూ విద్యార్థులను భారీ సంఖ్యలో అడ్మిషన్లు ఇస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నాయి. వేలకు వేలు ఫీజులను వసూలు చేస్తూ విద్యాశాఖతో కనీస అనుమతులు తీసుకోకుండా భారీ భవనాలలో విద్యా సంస్థలను నడిపిస్తున్నాయి. విద్యా సంస్థ ఏర్పాటు కొరకు విద్యాశాఖకు దరఖాస్తు చేసుకున్న వెంటనే అనుమతులు లభించకుండానే విద్యాసంస్థ భవనాలను ఏర్పాటు చేసుకొని ఏకంగా అనుమతులు ఉన్నాయంటూ తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు తీసుకుంటున్నారు. ఈ విద్యా సంస్థలకు అనుమతులు ఉన్నాయా లేదా అని తనిఖీలు చేయవలిసిన విద్యాశాఖ అధికారులు మాముళ్ళ మత్తులో పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. గతంలో విద్యాశాఖాధికారిగా పని చేసి వైసీపి అనుకూల వ్యక్తిగా ముద్రపడిన ఈ అధికారి అనుమతులు లేని విద్యా సంస్థల నుండి భారీ మొత్తంలో ముడుపులు తీసుకున్నట్లు విద్యాశాఖ సిబ్బంది గుసగుసలాడుకుంటున్నారు. ఈ విద్యాశాఖాధికారి ఇప్పటికీ ఈ కార్యాలయంలోనే ఉండి అనుమతుల విషయంలో ప్రస్తుతం ఉన్న విద్యాశాఖాధికారికి ముడుపుల దారి చూపుతూ చక్రం తిప్పుతున్నారన్న అపవాదు ఉంది. అనుమతుల విషయం అడిగితే దరఖాస్తు చేసుకున్నారుగా త్వరలో అయిపోతుందని సన్నాయి నొక్కులను విద్యాశాఖ అధికారులు నొక్కుతున్నారు. ఒకవేళ ఆర్‌జేడి నుండి ఆయా విద్యాసంస్థలకు అనుమతులు రాని పక్షంలో ఆ విద్యాసంస్థలో చేరిన విద్యార్థుల పరిస్థితి ఎలా అని అడిగితే నీళ్ళు నములుతున్నారు. ఈ విద్యా సంస్థలో చేరిన విద్యార్థులకు ప్రభుత్వం అందించే అమ్మవడి పథకం కూడా వర్తించదు కానీ ఈ విద్యా సంస్థల యజమానులు కట్టుకథలు చెప్పి అడ్మిషన్లు చేసుకుంటుండటం గమనార్హం. ఇప్పటికైన విద్యాశాఖాధికారులు మాముళ్ళ మత్తును వీడి అనుమతులు లేని విద్యాసంస్థలపై కొరడా జులిపించాలని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని విద్యార్థి సంఘాల కోరుతున్నాయి.

### నలందా విద్యానికేతన్‌కు హైస్కూల్ అనుమతులు లేవు - డిఇఓ

రైతునగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన నలందా విద్యానికేతన్‌కు హైస్కూల్ అనుమతులు లేవు. అనుమతులు లేకుండా అక్రమంగా అడ్మిషన్లు నిర్వహిస్తే విద్యా సంస్థలపై చర్యలు తీసుకుంటాం.




### అనుమతులు లేని విద్యా సంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి - ఎస్ ఎం డి రఫీ



పట్టణంలోని చాలా ప్రాంతాల్లో హైస్కూల్ అనుమతులు లేకుండా పాఠశాలలను నిర్వహిస్తున్నారు.. రైతు నగరం వద్ద గల నలంద విద్యానికేతన్ కూడా హైస్కూల్ పర్మిషన్ లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. అనుమతులు లేని విద్యాసంస్థల్లో చేరిన విద్యార్థులు అనంతరం ఎన్నో ఇబ్బందులకు గురి అవుతారు. అనుమతి లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వివరించడం వల్ల విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేని విద్యాసంస్థల పై ఆందోళన నిర్వహిస్తాం.

## ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి ఆధ్వర్యంలో నేత్రదానం .



**నంద్యాల, జూన్ 3, రిపబ్లిక్ న్యూస్ ::** నంద్యాల పట్టణంలోని బొంతల వీధికి చెందిన మారెం శ్రీదేవి ( 45 ) అనే అవివాహిత ఆమె మరణాంతరం ఆమె కోరిక మేరకు వారి అన్న మారెం రమేష్ బాబు ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి అధ్యక్షుడు ఫణింద్రకు, చైర్మన్ విష్ణు గాయత్రి కి తెలియపరిచారు. వారు వెంటనే స్పందించి ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి గౌరవ అధ్యక్షుడు బాపూజీ నాయక్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఐ బ్యాంకు వారికి తెలియపరిచి నేత్రాలను సేకరించి ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకుకు పంపించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి అధ్యక్షుడు ఫణీంద్ర మాట్లాడుతూ మరణించిన తర్వాత వారి నేత్రాలు మట్టిలో కలిసిపోయే దాని కంటే నేత్రదానం చేయడం మంచిదన్నారు. ఒకరు నేత్రదానం చేయడం వలన 6 మందికి చూపు ప్రసాదించవచ్చునని తెలిపారు. దాదాపు ఇప్పటికే 65 మందికి పైగా అంధులకు చూపు వచ్చే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. ఎవరైనా మరణిస్తే మరణాంతరం నేత్రదానం చేయవలసిన కుటుంబ సభ్యులు నేత్ర ప్రాజెక్టు చైర్మన్ విష్ణు గాయత్రి కి తెలియపరచాలని పిలుపునిచ్చారు. నేత్రదానం చేయవలసిన సభ్యులు 7799056665 నెంబర్కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు భ్రమరాంబ, ప్రభాకర్, ఈ బ్లడ్ కోఆర్డినేటర్ కిషోర్, రమేష్ బాబు, అనిల్, సుధాకర్, సులోచన, ప్రదీప్ ,శైలజ, రెడ్ క్రాస్ టెక్నీషియన్స్ నాగన్న ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## 15 మందిపై బైండోవర్ కేసులు నమోదు

**మహానంది, జూన్ 3, (రిపబ్లిక్ న్యూస్):**

మహానంది మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నేర ప్రవృత్తి కలిగిన 15 మందిపై మంగళవారం బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గ్రామాల్లో నేర చరిత్ర కలిగినవారితోపాటు, చెడు నడత ఉన్నవారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## బొమ్మల సత్రం ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై

# వెలుగని దీపాలు

**నంద్యాల నూనెపల్లె, జూన్ 3, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై మంగళవారం రాత్రి వీధి దీపాలు వెలగలేదు. ఎందుకు వెలగలేదని ప్రయాణికులు అనుకుంటున్నారు. ప్రతి శనివారం విద్యుత్ కోతలు విధిస్తుంటారు.. అయినా కూడా ప్రధాన స్థలాలలో విద్యుత్ దీపాలను ఎందుకు వెలిగించకుండా విద్యుత్ శాఖ అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్లై ఓవర్ల పై భారీ లైట్లు కలిగిన బస్సులు, లారీలు, కారులు, ఇతరులు వాహానాలు తిరుగుతుంటాయి. ఆ వాహానాల లైట్ల ఫోర్స్ వలన ఎదురుగా వచ్చే ద్విచక్ర వాహానాల లైట్ సరిగ్గా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు, వాహన చోదకులు అనుకుంటున్నారు. అసలు వీధి దీపాలు ఆర్పే అవసరం ఏముందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ కావాలనుకున్న సమయంలో కోతలు విధిస్తున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రధాన రహదారుల్లో విద్యుత్ కోతలు ఎందుకు విధించాలని ప్రజలు అనుకుంటున్నారు.

## 5వ తేదీన మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టండి

### టెలికాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, జూన్, 03, రిపబ్లిక్ న్యూస్:-**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5వ తేదీన పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమంపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డీఓలు, డిప్యూటీ సీఈఓ, మున్సిపల్ ఇంజనీర్లు, ఎంపిడిఓలు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిడిఓలు, స్పెషల్ ఆఫీసర్లను కలెక్టర్ ఆదేశించారు. 489 గ్రామ



పంచాయతీల్లో ప్రతి గ్రామ పంచాయతీలో 200 నుండి 250 మొక్కల చొప్పున లక్ష మొక్కలను నాటాలన్నారు. ఐదు మున్సిపాలిటీల పరిధిల్లో 30వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రతి పాఠశాలకు 30 మొక్కల చొప్పున 1300 ప్రభుత్వ పాఠశాలల్లో 39 వేల మొక్కలను నాటేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 21 ప్రభుత్వ కళాశాలల ఆవరణంలో 50 మొక్కల చొప్పున వెయ్యి మొక్కలు నాటించేందుకు చర్యలు తీసుకోవాలని డీవీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సాంఘిక సంక్షేమం, మైనార్టీ సంక్షేమం, బీసీ సంక్షేమం, గిరిజన సంక్షేమ, రెసిడెన్షియల్ వసతి గృహాల్లో 5వేల మొక్కలు నాటేలా సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ, మైనింగ్ శాఖలలో 15 వేల మొక్కలు నాటేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లో 30 వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయం, హార్టికల్చర్, ఇరిగేషన్ తదితర అనుబంధ రంగాల్లో కెనాల్ బండ్స్, పొలాల గట్ల మీద మొక్కలు పెంచేలా చూడాలన్నారు. అటవీ సరిహద్దు ప్రాంతాల్లో 40 వేల మొక్కలు నాటేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ డిఎఫ్ఓ లను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ద్వారా హౌసింగ్ కాలనీలలో ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటి 20వేల లక్ష్యాన్ని పూర్తి చేయాలని హౌసింగ్ పిడిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో 10 వేల మొక్కలు నాటాలన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, నేషనల్ హైవే పరిధిలో ఉన్న వసతి గృహాల్లో 5 వేల మొక్కలు నాటాలన్నారు. అదే విధంగా అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాల ఆవరణలలో 75 వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేయండి

### ఋణ మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, జూన్, 03, రిపబ్లిక్ న్యూస్**

జిల్లాలో ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పీఎం సూర్య ఘర్ పథకం అమలుపై ఏపీఎస్పీడీసీఎల్ ఇంజనీర్లు, ఎనర్జీ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేసుకున్న దరఖాస్తులలో 458 దరఖాస్తులు కన్వర్ట్ అయి సంబంధిత వెండర్ నుండి కమీషనింగ్ కు వెళ్లాయన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 97 వేల మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు సూర్యఘర్ సోలార్ ప్యానల్స్ కనెక్షన్ కోసం పేర్ల నమోదు చేసుకున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలు మినహా పిఎం సూర్య ఘర్ పథకం క్రింద దాదాపు 20 వేల మంది రిజిస్టర్ చేసుకోవడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ అయి కన్వర్ట్ కింద ఉన్న 1513 దరఖాస్తులను కమీషనింగ్ ఈనెలాఖరిలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో మరో 1513 దరఖాస్తులు కమీషనింగ్ కోసం వెండర్ కు రావాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను కమీషనింగ్ చేసేందుకు వెండర్లు చర్యలు తీసుకునేలా ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మిగిలిన దరఖాస్తులను త్వరితగతిన వెండర్ వద్దకు కమీషనింగ్ కు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు బ్యాంకుకు అనుసంధానం చేసి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 27 బ్యాంకులకు 27 గ్రామాలు కేటాయించి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకొని రావాలని ఎనర్జీ అసిస్టెంట్లను కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకుల ద్వారా అందజేసే రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా పాండురంగాపురం గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద తీసుకొని రావాలన్నదే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఏపీఎస్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీరు సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్ దిన పత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



## మద్దూరు గ్రామంలో జరిగిన శ్రీ శ్రీ సుంకులమ్మ దేవర కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర. శివానందరెడ్డి..



పాములపాడు జూన్ 3 రిపబ్లిక్ న్యూస్:- పాములపాడు మండలంలోని, మద్దూరు గ్రామంలో జరిగిన శ్రీశ్రీ శ్రీ సుంకులమ్మ దేవాలయ దేవర కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర. శివానందరెడ్డి, నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. అనంతరం గ్రామ నాయకులు ఏర్పాటు చేసిన విందు భోజనం నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర.శివానందరెడ్డి మరియు నియోజకవర్గ నాయకులు చేయడం జరిగింది. ఈ మద్దూరు, కృష్ణానగర్ గ్రామాలలో జరిగిన సుంకులమ్మ దేవర కార్యక్రమానికి పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు ఆధ్వర్యంలో ఏఎస్ఐ-యేసయ్య, పోలీస్ కానిస్టేబుల్ రసూల్, ఏ.ఖాజా, యాగంటి, పవన్, పి.చెన్నయ్య, తదితర పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం. వెంకటేశ్వర్లు యాదవ్, పాములపాడు మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, మండల నాయకులు తిమ్మారెడ్డి, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ %ఉ% మండల నాయకులు జి. హరిప్రసాద్ యాదవ్, వేంపెంట కంభం.మోహన్ గౌడ్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ.మద్దిలేటి, వెంకటేశ్వర్ రెడ్డి, నాగలక్ష్మి రెడ్డి, గోవిందు, సోషల్ మీడియా ప్రతినిధి భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## చిత్తూర్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మరియు చిత్తూరు శాసనసభ్యులు గురిజాల జగన్ మోహన్ గార్ల చె "టిబి ముక్తభారత్ అభియాన్" గోడ పత్రికల ఆవిష్కరణ



**చిత్తూర్ జిల్లా 3 జూన్ 2025 ( రిపబ్లిక్ న్యూస్ ):** ఈరోజు చిత్తూరు జిల్లా సచివాలయం నందు జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ శ్రీ సుమిత్ కుమార్ గారు మరియు చిత్తూరు స్థానిక శాసనసభ్యులు గౌ "గురిజాల జగన్ మోహన్ గారు టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం యొక్క గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం 2050 నాటికి టిబి లేని సమాజ స్థాపనే ముఖ్యం. కలెక్టర్ గారు మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళికలో భాగంగాఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం మరియు ఆశ లు ఇంటింటి సర్వే నిర్వహించి హై రిస్క్ పాపులేషన్ అయిన బి ఎం ఐ 18 కంటే తక్కువ ఉన్నవారికి, మద్యం సేవించు వారికి, గతంలో టీబి వచ్చి బాగైన వారికి, హెచ్ఐవి పాజిటివ్ వారికి, గర్భిణి లకు , షుగర్ ,బీపీ ఉన్నవారిని గుర్తించి గల్ల పరీక్ష నిర్వహించి పాజిటివ్ వచ్చినా యెడల ఆరు నెలల పాటు ఉచిత మందుల పంపిణీ జరుగును. చికిత్స సమయంలో పాజిటివ్ వారికి 1000/- పౌష్టికాహార నిమిత్తమై వారి అకౌంట్ నందు జమ చేయబడును. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి,ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ వెంకట ప్రసాద్, డి ఐ డాక్టర్ హనుమంతరావు మరియు ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 175 నియోజకవర్గంలో వెన్నుపోటు దినోత్సవంనిర్మించాలి

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ):**



వైయస్సార్ సిపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గంలో వెన్నుపోటు దినోత్సవ నిర్మించాలని ఆదేశాలను జారీ చేయడం జరిగినది ఈ నేపథ్యంలో కుప్పం నియోజకవర్గంలో 4,-6-25 తేదీ ఎమ్మెల్సీ కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త కె.ఆర్ భరత్ గారు ఆధ్వర్యంలో కుప్పం నియోజవర్గం నాలుగు మండలాలు రామకుప్పం శాంతిపురం గుడిపల్లి కుప్పం రూరల్ మరియు కుప్పంఅర్బన్ మరియు జిల్లాస్థాయి నాయకులు మరియు నియోజకవర్గ నాయకులు మరియు నియోజకవర్గ స్థాయి మాజీ రెస్కో చైర్మన్లు మాజీ మార్కెట్ చైర్మన్ లు మరియు పిఏ సిఎస్ చైర్మన్లు మరియు రాష్ట్రస్థాయి మాజీ డైరెక్టర్లు మండల ఎంపిటీసీలు మరియు జడ్పీటీసీలు మరియు సర్పంచులు మరియు జగన్ అభిమానులు మరియు వైయస్సార్ కార్యకర్తలు అందరూ కూడా ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని మీ గౌరవ ఎమ్మెల్సీ కేఆర్ భరత్ గారు కోరుకుంటున్నారు

## కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా ప్రజలందరూ కదలండి.. పండగ చేసుకుందాం.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్3 (రిపబ్లిక్ న్యూస్)**ఉదయం 10గంటలకు నందిగామ నియోజకవర్గ మహిళలకు ముగ్గుల పోటీల నిర్వహణసాయంత్రం 7గంటలకు దీపావళి మాదిరిగా దీపాలు వెలిగించడం.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన వైసీపీ మూకలను రాష్ట్ర ప్రజలు తరిమివేసి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ శుభ తరుణాన్ని పురస్కరించుకుని పండగ చేసుకుందామని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. కావున 4వ తేదీన నందిగామ నియోజకవర్గ ప్రధాన కార్యాలయం నందు సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి ఆధ్వర్యంలో సంక్రాంతి- దీపావళి పండుగల కార్యక్రమం నిర్వహించనున్నారుకావున జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, వీరమహిళలు, జనసైనికులు ఈ సంక్రాంతి - దీపావళి కలబోసిన వేడుక కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నాము.

# మున్సిపల్ నాన్ పిహెచ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి!

## ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్!



**విజయవాడ ::ప్రతినిధి జూన్ 3 (రిపబ్లిక్ న్యూస్)** మే నెల ఏడో తేదీ నుండి మున్సిపల్ రంగంలో ఔట్సోర్సింగ్ పద్ధతిపై విధులు నిర్వహిస్తున్న నాన్ పి హెచ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి తామందరికీ నైపుణ్యం, అర్ధ నైపుణ్యంగావిభజించి జీతాలు చెల్లించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఈదులమూడి మధుబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం, గాంధీనగర్, ప్రెస్ క్లబ్ లో పాత్రికేయులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ వేయటం జరిగిందన్నారు.కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సంపత్ కుమార్ రెండు దఫాలుగా యూనియన్ తో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించలేదన్నారు. జీతాలు పెంచే విషయంలో కూడా ఎటువంటి హామీ ఇవ్వకుండా మున్సిపల్ శాఖ మాత్యులు పి నారాయణతో చర్చలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఈనెల రెండవ తేదీన సచివాలయంలోని రెండో బ్లాక్ లో మంత్రిగారితో చర్చలు ఏర్పాటు చేశారని ఈ చర్చలకు రావలసినదిగా అన్ని సంఘాలకు సి డి ఎం ఏ కార్యాలయం నుండి సమాచారం ఇచ్చి ఉన్నారని తెలుపుతూ చర్చల్లో అన్ని కార్మిక సంఘాలు గత ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులకు, చెత్త తరలించే డ్రైవర్లకు ఏదైతే 6వేల రూపాయలు జీతం పెంచిందో అదే మాదిరిగా 6వేల రూపాయలను మిగతా నాన్ పిహెచ్ ఉద్యోగులకు కూడా జీతం పెంచి ఆ తర్వాత నైపుణ్యం, అర్ధ నైపుణ్యంగా విభజించి జీతాలు పెంచాలని మంత్రి ని కోరగా అందుకు మంత్రిగారు నేను ముఖ్యమంత్రితో మాట్లాడి చెప్తానని చెప్పి చర్చలను అర్ధాంతరంగా ముగించి తమను మభ్యపెట్టి వెళ్లిపోవడం జరిగిందన్నారు. ఇది సరైన పద్ధతి కాదు, కార్మిక సంఘాలను హేళన చేసే విధంగా ఉందని ఆవేదన వ్యక్తపరిచారు. అంతేకాకుండా ఏదైతే గత ప్రభుత్వం ఆప్కాస్ ద్వారా కార్మికులకు మేలు చేసిందో ఆప్కాస్ సంస్థను కొనసాగించాలని, అలాగే ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అవుట్సోర్సింగ్ అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, మున్సిపల్ రంగంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉద్యోగులు, డ్రైవర్లు 24,500 జీతం తీసుకుంటున్నారు కాబట్టి వీరు ఈఎస్ఐ పరిధిలోకి రారు కాబట్టి మీ అందరికీ ప్రభుత్వం హెల్త్ కార్డులు మంజూరు చేసి వారందరికీ సంవత్సరానికి 30 ఆరోగ్య సెలవులు మంజూరు చేయాలని, లేదా మున్సిపల్ రంగంలో విధులు నిర్వహిస్తున్న వారందరికీ మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇప్పటివరకు ఒక సంఘమే రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తుంటే అన్ని సంఘాలు ఐక్యంగా లేవని భావన ప్రభుత్వంలో ఉంది కాబట్టి మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని సంఘాలు ఉన్నాయో అన్ని సంఘాలు జేఏసీగా ఏర్పడి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తమ హక్కులు సాధించుకుంటామని అవసరమైతే సమ్మె కూడా వెనకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కే బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో విధులు నిర్వహిస్తున్న నాన్ పి హెచ్ ఉద్యోగులందరికీ టెక్నికల్ నాన్ టెక్నికల్ జీతాలు చెల్లించాలని, ఏదైతే మెప్మా డిపార్ట్మెంట్లో ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ మానవ వనరుల విధానంలోనికి తీసుకొచ్చారో ఆ విధానంలోనికి మున్సిపల్ రంగంలో విధులు నిర్వహిస్తున్న 42,వేల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తీసుకురావాలని, ఉద్యోగులందరికీ వార్షిక ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్ పి మహేష్ బాబు, సెక్రటరీ ఎం శ్రీనివాసులు, కన్వీనర్ పి రాజేష్, కో కన్వీనర్ వి జైపాల్, విజయవాడ నగరపాలక సంస్థ లో ఔట్సోర్సింగ్ పద్ధతిపై విధులు నిర్వహిస్తున్న వాటర్ సప్లై, స్ట్రీట్ లైట్ విభాగాల్లోని ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు కిందపడిన వ్యక్తికి తీవ్ర గాయాలు





**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం, వైద్యం జూన్ 3** కళ్యాణదుర్గం నుచి అనంతపురం కు ద్విచక్ర వాహనం లో వస్తుంటే ఆత్మకూరు బైపాస్ హైవేలో ప్రమాదవశాతు కిందపడి తలకు, కాళ్లకు, గాయాలయ్యి చెవి నుంచి రక్త కారుతోంది.మంగళవారం ఉదయం 7.30 గంటలకు గాయపడిన వ్యక్తిని బంధువులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తీసుకొచ్చారు. గాయపడిన వ్యక్తి తలకు కాళ్లకు గాయాలై రక్తం కారుతుంటే వైద్యం చేయాల్సిన డాక్టర్లు ఆ టెస్టులు ఈ టెస్టులు అంటూ కాలయాపన చేస్తూ సమయాన్ని వృధా చేసి, గాయపడిన వ్యక్తి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ప్రమాదవశాత్తు కింద పడిన వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో ఉంటే ఇలా డాక్టర్లు నిర్లక్ష్యం చేసేది తగునా అంటూ బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడి స్పృహ తప్పిన వ్యక్తిని ఉదయం 7:30 గంటలకు సర్వస్పత్రికి తీసుకురాగా 10:10 గంటలకు ఎక్స్ రే తీయించుకొనడానికి దాదాపు రెండున్నర గంటల సమయం పట్టింది. అంటే ఈ రెండున్నర గంటల సమయంలో ప్రమాదవశాత్తు గాయపడి రక్తస్రామంలో ఉన్న వ్యక్తి ఎంత తల్లడిల్లి ఉంటాడో మనసు కలచి వేసే సంఘటన ' రిపబ్లిక్ ' న్యూస్ రిపోర్టర్ కంటపడింది. వెంటనే ఈ సంఘటనను సెల్ ఫోన్ లో బంధిస్తుంటే ఎక్సరేలో పని చేస్తున్న ఒక వ్యక్తి వచ్చి ఫోటోలు ఎందుకు తీస్తున్నావ్, నీకు ఇక్కడ ఫోటోలు తీయాల్సిన అవసరం ఏముంది ,అని రిపబ్లిక్ న్యూస్ రిపోర్టర్ పై ఎదురు తిరిగి ఫోటోలు తీయకూడదని బెదిరిస్తున్నాడు. ఇక్కడ ఫోటోలు తీయకూడదని రిపోర్టర్ తో వాగ్వాదం చేస్తున్నారు. అంటే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఫోటోలు తీయాలంటే సదర ఆసుపత్రి సిబ్బంది అనుమతి అవసరమని చెప్పకనే చెబుతున్నారు. ఆసుపత్రి మహిళా అటెండర్లు సైతం ఫోటోలు తీయకూడదని రిపోర్టర్ తో వాదిస్తున్నారు.ప్రజా సమస్యల కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వెళ్లి సెల్ ఫోన్ తో ఫోటోలు తీస్తున్నప్పుడు ఫోటోలు తీయకూడదని ఆసుపత్రి సిబ్బందివాగ్వాదానికి దిగారు. ఫోటోలు తీయడం "రిపబ్లిక్' న్యూస్ రిపోర్టర్ గా తమ విధి అనిఆస్పత్రి సిబ్బందికి సమాధానం చెప్పడంతో వెనుతిరిగివెళ్ళిపోయారు. అనంతరం ఉదయం 7:30 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి ఆసుపత్రిలో వైద్యం అందక 2.30 గంటలు వేచి ఉండాల్సిన దౌర్భాగ్య పరిస్తితి నెలకొంది. వైద్యులు వ్యవహరించే తీరు నిర్లక్ష్యానికి ఇదొక ఉదాహరణ. ఎక్సరేలో పని చేస్తున్నటువంటి వ్యక్తి, మహిళ అటెండర్ దురుసు ప్రవర్తన, వ్యవహరించిన తీరుపై ప్రభుత్వ వైద్యాధికారిని,,సూపరింటెండెంట్ స్పందించాలని ' రిపబ్లిక్' డైలీ న్యూస్ పేపర్ ఉమ్మడి అనంతపురం, సత్యసాయి జిల్లాల స్టాఫ్ రిపోర్టర్ కోరుతున్నారు.

## వరల్డ్ బైసైకిల్ డే ర్యాలీని గొప్ప విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

### : చిత్తూర్ నేచర్ లవర్స్ అసోసియేషన్ మురళి.







**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 3 జూన్ 2025 (రిపబ్లిక్ న్యూస్ ) :** చిత్తూర్ నేచర్ లవర్స్ అసోసియేషయిన్ నేచర్ మురళి రిపబ్లిక్ మీడియా తో మాట్లాడుతూ " ఈ రోజు ప్రపంచ సైకిల్ రైడర్ దినోత్సవం సందర్భంగా చిత్తూర్ పట్టణమనందు వినోద్ ఎలక్ట్రానిక్స్ మరియు చిత్తూర్ నేచర్ లవర్స్ అసోసియేషయిన్, మరియు చిత్తూర్ రైడర్స్ (%జు= ఘఅవతీం%) సంయుక్తంగా జరిపిన వరల్డ్ బైసికిల్ డే ర్యాలీలో ప్రజలందరూ చూపిన అద్భుతమైన మద్దతుకు మరియు సక్రియమైన భాగస్వామ్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకున్నారు ! ఉదయపు పూజా కార్యక్రమం నుంచి ప్రారంభించి, చిత్తూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి.ఎన్. మనికంఠ చందోలు, ఐ.పి.ఎస్. గారి సతీమణి శ్రీమతి హర్షిత గారి ప్రేరణాత్మక ప్రసంగం వరకు,చిత్తూర్ నగర వీధులల్లో ఉత్సాహభరితంగా సాగిన సైకిల్ ర్యాలీలొ ప్రతి క్షణం ప్రజల భాగస్వామ్యం వల్లనే పూర్తి కార్యక్రమం ప్రత్యేకమైందిగా నిలిచింది అంటూ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ధన్యవాదాలు చెప్పుకోవలసిన వారూ : ఉదయాన్నే లేచి పాల్గొన్న సైక్లిస్టులకు,

స్వచ్ఛంద సేవకులకు మరియు నిర్వహణ బృందానికి, : గౌరవనీయులైన శ్రీమతి హర్షిత గారికి ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేసిన ప్రతి ఒక్కరు ఇచ్చిన మద్దతును నేచర్ లవర్స్ అసోసియేషన్ ఎంతో విలువగా భావిస్తున్నట్టు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఇవ్వబడిన స్టైపెండ్ తో కృతజ్ఞత తెలుపుకునట్టు తెలిపారు , చిన్న గుర్తుగా ఇవ్వబడిన మేమేంటోస్ ని గొప్ప స్పూర్తిగా మనందరం కలిసి ఆరోగ్యకరమైన, హరితమైన రేపటి కోసం ప్రకృతి నిర్దేశించిన మార్గంలో ప్రయాణిస్తాం అన్నారు, అంతే కాకుండా ఈ ఉత్సాహాన్ని ఎల్లప్పుడూ నిత్య నూతనంగా కొనసాగిద్దాం అంటూ మీడియా తో అన్నారు!